
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
ఆదివారం 16 జూన్ 2024







నరసరావుపేటలోని స్టేడియం వద్ద నాటి అన్న క్యాంటీన్(పాత చిత్రం)

అన్న క్యాంటీన్లకు పునర్వైభవం

- పునరుద్ధరణ పనులు చేపట్టిన పురపాలక సంఘాలు
- త్వరలోనే మళ్లీ రూ.5కే అల్పాహారం, రూ.5కే భోజనం
- పేదలకు ఆహార భద్రత కల్పించనున్న కూటమి ప్రభుత్వం





నరసరావుపేటలోని స్టేడియం వద్ద అన్న క్యాంటీన్ నేటి దుస్థితి

నేడు అన్న క్యాంటీన్ లోపల పరిస్థితి

నరసరావుపేట, జూన్15 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల హామీని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు అన్న క్యాంటీన్‌లను మళ్లీ నిర్వహించనుంది. రూ.5కే భోజనం.. అల్పాహారం లభించే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయి. రానున్న వంద రోజుల్లో పేదలకు ఆహారం అందించే దిశగా ప్రభుత్వం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. అన్న క్యాంటీన్‌లు పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో పేదలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ విధ్వం సంలో శిథిలమైన అన్న క్యాంటీన్‌ల పురుద్ధరణ కు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న అన్న క్యాంటిన్‌లను పురపాలక సంఘ అధికారులు శనివారం స్వాధీన పరచుకున్నారు. పునరుద్ధరణ పనులను ప్రారంభించారు.

క్యాంటీన్‌ల ప్రాంగణాలు పిచ్చిమొక్కలు, దుమ్ముతో నిండిపోయాయి. వీటిని శుభ్రపరిచే పనులు నిర్వహిస్తున్నారు. గతంలో క్యాంటీన్ నిర్వహణకు వినియోగించిన ఫర్నిచర్ చాలాచోట్ల మాయమైంది. ఫ్యాన్‌లు కూడా అపహరించారు. క్యాంటీన్‌ల అద్దాలను ధ్వంసం చేశారు. క్యాంటీన్‌ల రూపురేఖలు మారిపోయాయి. పురపాలక సంఘ అధికారులు క్యాంటీన్‌లను శుభ్రపరిచే పనులు చేపట్టారు. అన్న క్యాంటీన్‌లకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఈ మేరకు పురపాలక సంఘాలు పనులు నిర్వహించనున్నాయి.



అన్న క్యాంటీన్‌లో అహారం పంపిణీ ఏర్పాట్లు (పాత చిత్రం)

వివిధ శాఖల అధీనంలో

ఉన్న క్యాంటీన్ భవనాలను మునిసిపాల్టీలు స్వాధీనం చేసుకున్నాయి. నరసరావుపేటలోని ఒక క్యాంటీన్ భవనంలో కళాక్షేత్రం ఏర్పాటు చేశారు. దీనిని ఖాళీ చేయించి భవనాన్ని మునిసిపాల్టీ స్వాధీనం చేసుకుంది. మునిసిపల్ కమిషనర్‌లు క్యాంటీన్ భవనాలను పరిశీలించి తాజా పరిస్థితి, ఫర్నిచర్, పరికరాలు తదితర అంశాలపై ప్రాథమిక నివేదికను రూపొందించారు. క్యాంటీన్‌ల పునరుద్ధరణకు పాత డిజైన్ ప్రకారం భవనంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అంచనాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను మునిసిపాల్టీలు ప్రారంభించాయి. రానున్న వంద రోజుల్లో అన్న క్యాంటీన్‌లను ప్రారంభించేందుకు ప్రభుత్వ ఏర్పాటు చేస్తోంది.

- ప్రభుత్వం పేదలకు అన్న క్యాంటీన్‌ల ద్వారా ఆహార భద్రత కల్పించేందుకు తెలుగుదేశం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లను ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వం పాడుబెట్టింది. కనీసం వీటికి భద్రత కూడా కల్పించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్‌లకు పూర్వవైభవం త్వరలోనే సంతరించుకోనుంది. పేదలకు రూ.5కే అల్పాహారం, అదే ధరకు భోజనం అన్న క్యాంటీన్‌ల ద్వారా అందించనున్నారు. గతంలో అక్షయపాత్ర ఫౌండేషన్ క్యాంటీన్‌లో భోజనం పంపిణీ చేసింది. జిల్లాలోని క్యాంటీన్‌ల ద్వారా ఒక్కో చోట ఐదు వందల మంది కి అల్పాహారం, భోజనం క్యాంటీన్‌ల ద్వారా అందించారు. రుచికరమైన భోజ నం, అల్పాహారం రూ.5కే అందించారు. అల్పాహారం ఇడ్లీ, పూరి, ఉప్మా ఇలా రోజుకో రకం క్యాంటీన్ లో ఏర్పాటు చేశారు. భోజనం ఒక కూర, సాంబారు, పెరుగు, రైస్ వడ్డించారు. రూ.15 చెల్లిస్తే ఒక రోజుకు సరిపడా అల్పాహారం, భోజనం క్యాంటీన్ ద్వారా లభించేది. ఒక్కో క్యాంటీన్ సుమారు రూ.39 లక్షల వ్యయంతో నాడు నిర్మించారు.





- ఉండవల్లిలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి లోకేశ్

7లో..

మంగళగిరి ప్రజల కోసం

లోకేశ్ ప్రజాదర్బార్

- తొలి అడుగుతోనే యువనేత సంచలన నిర్ణయం
- ఉండవల్లి నివాసంలో ప్రజలను కలుసుకున్న నారా లోకేశ్



- మట్టి పాలౌతున్న డస్ట్‌బిన్లు



- మూలన పడ్డ ఫాగింగ్ యంత్రం



నిరుప యోగంగా జీపు



- తుప్పుపట్టిన ప్రక్కన పడేసిన వాటర్ ట్యాంకరు



- నిరుపయోగంగా రోడ్డు ఊడ్చే యంత్రాలు





- డస్ట్‌బిన్లు తరలించే లారీ దుస్థితి

ఉన్నవి పాడుబెట్టి.. అద్దెవి వినియోగం

- నరసరావుపేట మున్సిపాల్టీలో ప్రజా ధనం దుర్వినియోగం
- పారిశుధ్య వాహనాలు మట్టి పాలవుతున్నా నిర్లక్ష్యం

రూ.లక్షలు వెచ్చించి పారిశుధ్య వాహనాలు కొనుగోలు చేశారు. అయితే వీటిని వినియోగించడంలో నరసరావుపేట మున్సిపల్ అధికా రులు నిర్లక్ష్యం చూపుతున్నారు. రోడ్లపైన మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఆయా వాహనాలు శిథిల మవుతున్నా పట్టించుకోవడంలేదు. మరమ్మ తులు చేసి ఆయా వాహనా లను వినియోగించుకునే అవకాశం ఉన్నా.. అద్దెకు వాహనాలను తీసుకుని పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై అధికారులు ఆసక్తి చూపుతున్నారు.

ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంలో నరసరావుపేట మున్సిపాల్టీ ముందు వరుసలో నిలుస్తున్నది. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన లారీలు, ఆటోలు, ట్రాక్టర్లు తదితర వాహనాల నిర్వహణ అధ్వానంగా ఉంది. పాడైపోయిన వాహనాలకు మరమ్మతులు నిర్వహించకుండా వాటిని వదిలేసి, వాటి స్థానంలో అద్దె వాహనాలను ఏర్పాటు చేసుకుని మున్సిపల్ నిధులను దుబారా చేస్తున్నారు. పాడైన వాహనాలు మరమ్మతులకు నోచుకోక పోవడంతో ఇవి తుప్పుపట్టి పోతున్నాయి. వీటి స్థానంలో అద్దె వాహనాలను వినియోగిస్తూ ఏటా లక్షల్లో నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. చెత్తను సేకరించే ఆటోలు, ట్రాక్టర్‌లు, ట్రక్కులు, నీటిని సరఫరా చేసే ట్యాంకర్లు, భారీ డస్ట్ బిన్లను తరలించే డంపర్ ప్లేసర్ లారీలు, మురుగు కాల్వల్లో పూడిక తీసేందుకు కొనుగోలు చేసిన యంత్రాలు బంగ్లా ఆవరణలో నిరుపయోగంగా పడేశారు. రోడ్లు శుభ్రం చేసేందుకు రూ.50 లక్షలతో కొనుగోలు చేసిన రెండు క్లీనింగ్ యంత్రాలను కార్యాలయ ప్రాంగణంలో మూలనపడేశారు. దోమల నివారణ కోసం కొనుగోలు చేసిన ఫాగింగ్ ఎలక్ట్రానిక్ ఆటోను కూడా నిరుపయోగంగా మార్చారు.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)



జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

జేఎన్‌టీయూపై.. నీలినీడలు

- నరసరావుపేటలో కళాశాలపై జేఎన్‌టీయూపై పెద్దల కుట్ర
- అధ్యాపకులను నియమించడంలో అంతులేని నిర్లక్ష్యం
- అతిథి అధ్యాపకులే దిక్కు
- నాలుగేళ్లుగా ఇదే తంతు
- ప్రిన్సిపాల్‌నూ బదిలీ చేశారు
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న వర్సిటీ అధికారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నరసరావుపేటలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్వహణపై కాకినాడ జేఎన్‌టీ యూనివర్సిటీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. కళాశాలను నిర్వీర్యం చేసేలా వర్సిటీ పెద్దలు పనిచేస్తున్నారు. ఉద్దేశపూర్వకంగా అధ్యాపకులను నియమించడం లేదు. కళాశాలలో ఏ ఒక్క సమస్యా పరిష్కారానికి నోచుకోవడం లేదు. నూతన భవనాల నిర్మాణంలోనూ అలసత్వాన్ని ప్రదర్శి స్తోంది. చివరకు విద్యార్థులకు బోధనా సమస్యల పరిష్కారాన్ని గాలికొదిలేసింది. అధ్యాపకులను నియమించడంలో అంతులేని నిర్లక్ష్యం నెలకొంది. అతిథి అధ్యాపకులతో కాలం గడుపుతుండటంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వర్సిటీ ఘోరంగా విఫలమైంది.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇంజనీరింగ్ విద్యాభివృద్ధి లక్ష్యంతో నాడు సీఎం చంద్రబాబు నాయుడు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను నెలకొల్పారు. ఈ కళాశా లను 2016లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించింది. సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్, ఈఈఈ, ఈసీఈ బ్యాంచ్‌లు నిర్వహిస్తున్నారు. ఒక్కో బ్రాంచ్‌కి 60 సీట్లు ఉన్నాయి. కళాశాలలో దాదాపు వెయ్యి మం దికి పైగా విద్యార్థులు సాంకేతిక విద్యను అభ్యసిస్తున్నారు. 2018 డిసెంబరులో టీడీపీ ప్రభుత్వం కళాశాలకు 80 అధ్యాపక పోస్టులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి రూ.7.11 కోట్ల వార్షిక బడ్జెట్ ను నాడు కేటాయించింది. తొమ్మిది మంది ప్రొఫెసర్‌లు, 53 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు, 18 అసోసియేట్ ప్రొఫెసర్‌లను కళాశాలకు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేసింది. ఈ మేరకు అధ్యాపకులను యూనివర్సిటీ నేటికీ నియమించలేదు.

అతిథి అధ్యాపకులతో కాలక్షేపం

పర్మినెంట్ అధ్యాపకులను నియమించాల్సిన యూనివర్సిటీ అతిథి అధ్యాపకులతో కాలం వెళ్ళబుచ్చుతోంది. 73 మంది అధ్యాపకుల కొరత నెలకొంది. నామమాత్రంగా కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి చేతులు దులుపుకుంది. కనీసం అధ్యాపకులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించే విషయంలోనూ వర్సిటీ అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఆ అధ్యాపకులు అప్పుడప్పుడు వచ్చి తరగతులు నిర్వహిస్తుంటారు.

గత ఏడాది మిగిలిన 80 సీట్లు

అధ్యాపకుల కొరత వెంటాడుతుండటంతో ప్రతిభ కలిగిన విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతోంది. అధ్యాపకులు లేకపోవడంతో ఇక్కడ విద్యార్థులు చేరేందుకు ఇష్టపడటంలేదు. దీంతో గత ఏడాది సీట్లు మిగిలి పోయాయి. ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఎంతగానే ఉపయోగపడాల్సిన కళాశాలను నిరుపయోగంగా వర్సిటీ మార్చేస్తోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్లు వెచ్చించి భవనాలను నిర్మించారు. అధ్యాపకులను భర్తీ చేయడాన్ని విస్మరిం చడం గమనార్హం. కళాశాలలో ఐదు బ్రాంచ్‌లలో 300 సీట్లు ఉన్నాయి. గత విద్యా సంవత్సరంలో 220 సీట్లు భర్తీ అయ్యాయి. 80 సీట్లు మిగిలిపోయాయి.

ఏడుగురే అధ్యాపకులు.. వీరిలో ప్రిన్సిపల్ బదిలీ

పర్మినెంట్ అధ్యాపకులు ఏడుగురు మాత్రమే కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఉన్నది ఒకే ఒక ప్రొఫెసర్ అది కూడా ప్రిన్సిపల్. ప్రిన్సిపల్ సీహెచ్ శ్రీనివాసరావును కూడా రెండు రోజుల క్రితం బదిలీ చేశారు. ప్రొఫెసర్ పోస్టులు మొత్తం ఖాళీగానే ఉన్నాయి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు 53 మందికి గాను నలుగురు మాత్రమే ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్‌లు 18 మందికి గాను కేవలం ఇద్దరే ఉన్నారు. ఇద్దరిలో క్రీడలకు సంబంధించి ఒక అసోసియేటెడ్ ప్రొఫెసర్ ఉన్నాడు. కొత్త ప్రిన్సిపల్‌ను నియమించారని చెబుతున్నారు. 73 మంది అధ్యాపకుల నియమాకాల విషయంలో వర్సిటీ పెద్దలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

ఎమ్మెల్యేలు.. ఎంపీలు చొరవ తీసుకోవాలి

కాకినాడ జేఎన్‌టీయూ నిర్లక్ష్యానికి బలైపోతున్న నరసరావుపేట జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలను కాపాడటంతో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు.. ఎంపీలు చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో స్థాపించి, అధ్యాపకుల నియమకాలకు ఉత్తర్వులు విడుదల చేయడంతో పాటు ఇందుకు బడ్జెట్‌కు కేటాయింపులు జరి గాయి. నాడు సీఎంగా చంద్రబాబు నాయుడు కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మళ్లీ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కళాశాల అభివృద్ధి చెందుతుందని తల్లిదండ్రులు ఆశ పడుతున్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను నియమించే విధంగా ఎమ్మెల్యేలు.. ఎంపీలు కృషి చేయాల్సి ఉంది.

కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలి

కళాశాల నిర్మాణం ఇంకా పూర్తి కాలేదు. పనులు సాగుతున్నాయి. వసతి గృహాలు అందుబాటులోకి రాలేదు. మౌలిక వసతులు కల్పించాల్సి ఉంది. తరగతి గదులు, ల్యాబ్‌లను విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలి. నరసరావుపేట పట్టణానికి 10 కిలోమీటర్ల దూరంలో ఉండటం వసతి గృహాలు క్యాంపస్‌లో లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు. యుద్ధప్రాతిపదికన వసతి గృహాల నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలి.

తమిళనాడులో రోడ్డు ప్రమాదం

గుంటూరు జిల్లా వాసులు ముగ్గురు మృతి

7లో..

పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతాం

- వరికిపూడిశెల, లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తాం
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





బ్రహ్మారెడ్డికి మాచర్లలో ఘన స్వాగతం

7లో..

విలక్షణ కెరీర్‌కు వీలుకల్పించే
లెదర్ టెక్నాలజీ

మనం పెట్టుకునే బెల్ట్, ఉపయోగించే బ్యాగ్, వేసుకునే చెప్పులు చాలావరకు తోలు ఉత్పత్తులు. జాగ్రత్తగా వినియోగించుకుంటే చాలా కాలం మన్నిక కలిగి ఉంటాయి. నిజానికి ఒక జంతువుకు సంబంధించిన తోలు లేదంటే చర్మం మూడు రోజులకే కుళ్ళిపోయి నాశనమవుతుంది. వాసన వస్తుంది. దాన్ని అలా కానివ్వకుండా రసాయనాలు/ వెజిటబుల్ మెటీరియల్‌తో సంరక్షించి, ఉత్పత్తికి అనువైనదిగా మార్చడం మొదలుకుని తుది ఉత్పత్తి వరకు యావత్తు వ్యవహారాలపై అవగాహన కలిగించేదే లెదర్ టెక్నాలజీ. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని 'గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ'లో మాత్రమే సంబంధిత కోర్సులు ఉన్నాయి.



తెలంగాణ - హైదరాబాద్‌లో మాత్రమే గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లెదర్ టెక్నాలజీ ఉంది. మెహదీపట్నం నుంచి గచ్చిబౌలి వెళ్లే దారిలోని రాయదర్గ వద్ద దీన్ని 1980లో ఏర్పాటు చేశారు. ఏఐసీటీఈ ఆమోదంతో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్‌కు అనుబంధంగా ఆరంభమైంది. ప్రస్తుతం ఈ కాలేజీ రెండు డిప్లొమా కోర్సులను ఆఫర్ చేస్తోంది.

- లెదర్ గూడ్స్ అండ్ ఫ్యాషన్ టెక్నాలజీ
- లెదర్ గూడ్స్ అండ్ ఫుట్‌వేర్ టెక్నాలజీ

ఒక్కో కోర్సులో 60 సీట్లు ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో మాదిరిగా మూడు యూనివర్సిటీల కోటా అమలవుతుంది. ఎస్ఎస్‌సీ(టెన్త్) ఉత్తీర్ణులు ఇందులో చేసేందుకు అర్హులు. ఈ కోర్సులో చేరేందుకు గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ లేదు. 'టీఎస్ పాలిసెట్'లో సాధించిన ర్యాంక్ ఆధారంగా సీటు లభిస్తుంది. ఈ రెండు కోర్సుల బోధనకు అవసరమైన సదుపాయాలన్నీ ఉన్నాయి. ఫుట్‌వేర్ ఫ్యాషన్ స్టూడియో, స్మార్ట్ తరగతి గదులు, అర్హతలకు తోడు అనుభవం ఉన్న ఫ్యాకల్టీ, డిజిటల్ లైబ్రరీ, ఈ బుక్స్, ఈ క్లాస్ రూమ్స్, కంప్యూటర్ ల్యాబ్స్, ఆధునిక ల్యాబ్స్ - మెషినరీ, బాలురకు హాస్టల్ సదుపాయం కూడా ఉంది.

- కోర్సు కాలవ్యవధి ఆరు సెమిస్టర్లు/మూడేళ్ళు. మొదటి అయిదు సెమిస్టర్లూ కాలేజీలోనే థియరీ, ప్రాక్టికల్స్ ఉంటాయి. ఈ కోర్సులో లెదర్‌కు సంబంధించి డిజైన్, ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్ కొత్తగా మెటీరియల్ టెక్నిక్‌ను బోధిస్తారు. ముడిపదార్థంగా తోలుతో మొదలు పెట్టి ఫినిషింగ్ ప్రొడక్ట్ వరకు ప్రతి అంశాన్నీ థియరీలో భాగంగా చెబుతారు. చర్మం లేదా తోలుకు రంగు, మందం అలాగే విలువ పెంచడానికి అవసరమైన అన్ని వ్యవహారాలను ఈ కోర్సులో చేరిన విద్యార్థులు చదువుకోవాలి. ఆరో సెమిస్టర్ అంటే చివరి ఆరునెలలూ ఇంటర్న్‌షిప్ ఉంటుంది. పూర్తిగా ఇండస్ట్రియల్ ట్రైనింగ్ కోసం ఈ ఆరు నెలలు కేటాయించారు. ఈ సమయంలోనే ప్రాక్టికల్, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవడతాయి. ఇండస్ట్రీ రెడీగా విద్యార్థులు తయారవుతారు. ఇంటర్న్‌షిప్ సమయంలో ఉచిత వసతికి తోడు విద్యార్థులకు ఉన్న నైపుణ్యాలనుబట్టి నెలకు స్టయిపెండ్‌గా లభిస్తుంది.
- దేశీయంగా బాటా వంటి కంపెనీలకు తోడు టాటా ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్ డివిజన్, ఆడిదాస్, రీబాక్, నైక్, హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్(ఎక్స్‌పోర్ట్ డివిజన్), ఫరీదా ఎక్స్‌పోర్ట్స్, ఫ్లోరెన్స్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఈ డిప్లొమా హోల్డర్లకు జాబ్స్ లభిస్తున్నాయి. ఫుట్‌వేర్ డిజైనింగ్, లెదర్ గూడ్స్ డిజైనింగ్, ప్రొడక్షన్ ఆఫ్ ఫుట్‌వేర్, ప్రొడక్షన్ ఆఫ్ లెదర్ గూడ్స్, ప్రొడక్షన్/టానింగ్ ఆఫ్ లెదర్, టెస్టింగ్ అండ్ క్వాలిటీ కంట్రోల్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఉపాధి లభిస్తుంది. మూడు నుంచి అయిదేళ్ళ అనుభవంతో ఆంత్రప్రెన్యూర్లుగానూ మారవచ్చు. సొంతంగా యూనిట్ పెట్టుకోవచ్చు. డిప్లొమాతోనే కొందరు విద్యార్థులు విదేశాల్లోని బహుళ జాతి సంస్థల్లో చేరుతున్నారు. ముఖ్యంగా చైనా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్ వంటి దేశాల్లో ఉపాధి పొందుతున్నారు.
- డిమాండ్ అధికంగా ఉండటంతో కొందరు డిప్లొమా పూర్తి చేయకున్నప్పటికీ, కేవలం వ్యక్తిగత సంబంధాలతో కొద్దిపాటి జ్ఞానంతోనే జాబ్స్ పొందుతుండటం విశేషం.

ఉన్నత చదువులు: లెదర్ టెక్నాలజీలో డిప్లొమాతోనే చదువు ఆపేయనవసరం లేదు. ఈసెట్ రాసి లేటరల్ ఎంట్రీ కింద బీఈ/బీటెక్ రెండో ఏడాది కోర్సులో చేరవచ్చు. లెదర్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్, ఐటీ, సీఎస్ఈ చేయవచ్చు.

దిక్సూచి DIKSUCHI

సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

ఖాళీలు 272

జాబ్ కార్నర్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్... వివిధ విభాగాల్లో కింద పేర్కొన్న ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- ఎగ్జిక్యూటివ్ క్యాడర్ పోస్టులు

1. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(మైనింగ్), ఈ2 గ్రేడ్: 139
2. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఎఫ్ అండ్ ఎ), ఈ2 గ్రేడ్: 22
3. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(పర్సనల్), ఈ2 గ్రేడ్: 22
4. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(ఐఈ), ఈ2 గ్రేడ్: 10
5. జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్: 10
6. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(హైడ్రో- జియాలజిస్ట్), ఈ2 గ్రేడ్: 2
7. మేనేజ్‌మెంట్ ట్రెయినీ(సివిల్), ఈ2 గ్రేడ్: 18
8. జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, ఈ1 గ్రేడ్: 3
9. జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, ఈ3 గ్రేడ్: 30

- నాన్ ఎగ్జిక్యూటివ్ కేడర్ పోస్టులు

10. సబ్-ఓవర్సీస్ ట్రెయినీ(సివిల్), టిఅండ్ఎస్ గ్రేడ్-సి: 16

అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్/బీఎస్సీ(ఇంజనీరింగ్), సీఏ/ఐసీడబ్ల్యూఏఐ/సీఎంఏ, డిగ్రీ, పీజీ డిప్లొమా, ఎంబీఏ, ఎమ్మెస్సీ, ఎంబీబీఎస్, డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: గరిష్ఠంగా 30 ఏళ్ల మించకూడదు. జీడీఎంఓ పోస్టులకు 45 ఏళ్ల మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు ఐదేళ్ల వయో సడలింపు ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ: రిక్రూట్‌మెంట్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్), సర్టిఫికెట్ వెరిఫికేషన్, మెడికల్ టెస్ట్ ఆధారంగా

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూన్ 19

వెబ్‌సైట్: scclmines.com

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Ul6jhodలో చదవండి.

వర్కింగ్ స్టిల్‌తో ఉస్తాద్



పవన్‌కల్యాణ్; డైరెక్టర్ హరీశ్ శంకర్ కలయికలో తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. శ్రీలీల ఇందులో కథానాయికగా నటిస్తున్నారు. శనివారం డైరెక్టర్ హరీశ్ శంకర్ ఈ సినిమా వర్కింగ్ స్టిల్‌ను విడుదల చేశారు.

మొక్కు తీర్చుకున్న సాయితేజ్

తన మేనమామ పవన్‌కల్యాణ్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా హీరో సాయిదుర్గాతేజ్ తిరుమల వెళ్లి శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు. సాయిదుర్గాతేజ్, అల్లు అర్జున్‌ను అన్‌ఫాలో చేసిన విషయం తనకు తెలియదని ఇటీవల జరిగిన ఓ మీడియా సమావేశంలో నిహారిక కొణిదెల అన్నారు



పవన్‌కు బహుమతి

పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచి.. ఇటీవలే ఉప ముఖ్యమంత్రి హోదానూ దక్కించుకున్నారు పవన్‌కల్యాణ్. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తన అన్నయ్య చిరంజీవి ఇంటికి వెళ్లారు. అక్కడ చిరంజీవి సతీమణి సురేఖ పవన్‌కు విలువైన మాంట్‌బ్లాంక్ పెన్నును బహుమతిగా ఇచ్చారు. "తెలుగు ప్రజల ఆకాంక్షల్ని నెరవేరుస్తావని ఆశిస్తూ.. ఆశీర్వదిస్తున్నాం" అని చిరంజీవి, సురేఖ అన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి, సురేఖ, అన్నా లెజినోవా, పవన్ కలసి ఫొటో దిగారు.

'గరం గరం'



నాని సరికొత్త పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం'. ప్రియాంక మోహన్ హీరోయిన్. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఆగస్టు 29న సినిమా విడుదలవుతోంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. 'గరం గరం' అంటూ సాగే ఈ పాటను విశాల్ దద్లానీ ఆలపించారు. సహపతి భరద్వాజ్ లిరిక్స్ అందించగా, జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు.

'భైరవ యాంథమ్'



ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 ఏ.డీ' నుంచి ఓ ప్రోమో సాంగ్ విడుదలైంది. 'భైరవ యాంథమ్' అని సాగే ఈ పాటను భారతదేశపు అతిపెద్ద పాటగా మేకర్స్ తెలిపారు. 21 సెకండ్స్ పాటూ సాగిన ఈ ప్రోమో సాంగ్‌ను పంజాబీ సింగర్ దిల్జీత్ దోసాంజే ఆలపించారు. పూర్తి పాటను నేడు విడుదల చేయనున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సి.అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ఈనెల 27న విడుదలవుతోంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. దీపికా పదుకొనే, దిశాపటాని కథానాయికలు.

ఆగస్టులో ఇస్మార్ట్



రామ్ పోతినేని హీరోగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్'. ఇది 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. సంజయ్‌దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్: సామ్ కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ.

మంత్రి కోమటిరెడ్డి చేతుల మీదుగా...



సదన్ హీరోగా పరిచయమౌతున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ప్రియాంక ప్రసాద్ హీరోయిన్. పి.ఎల్.విఘ్నేశ్ దర్శకత్వం వహిస్తున్నారు, పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. శనివారం ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ "ఇటువంటి ఫీల్ గుడ్ చిత్రాలు తీస్తున్నందుకు చిత్రబృందాన్ని అభినందిస్తున్నాను. ఈ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్" అని చెప్పారు. ఈ చిత్రానికి డీఓపీ: ఈదర ప్రసాద్, సంగీతం: మార్కండేయ.

ఈ విజయం ఎంతో ఆనందాన్నిస్తోంది



సుధీర్‌బాబు నటించిన లేటెస్ట్ చిత్రం 'హరోంహర'. మాళవిక శర్మ ఇందులో హీరోయిన్‌గా నటించారు. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహించిన ఈ చిత్రం శుక్రవారం విడుదలై హిట్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు సుబ్రమణ్యం.జి, సుమంత్ నాయుడు.జి మీడియాతో ముచ్చటించారు. "ఈ సినిమా కథ వినగానే తండ్రీ కొడుకుల సెంటిమెంట్, కథానాయకుడి పాత్ర నన్ను బాగా ఆకర్షించాయి. వెంటనే సినిమాను నిర్మించడానికి ఒప్పుకున్నా. ఈ సినిమా విజయం ఎంతో ఆనందాన్నిస్తోంది. విడుదలైన అన్ని చోట్లా థియేటర్లు నిండిపోవడం చూసి ఎంతో ఆనందంగా ఉంది. మంచి సినిమా తీశామని ప్రేక్షకులు, మిత్రులు, ఇండస్ట్రీ పెద్దలు ఫోన్లు చేసి అభినందిస్తున్నారు. ప్రస్తుతం మూడు నాలుగు చిత్రాలు నిర్మిస్తున్నాం. వాటి గురించి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తాము" అని చెప్పారు.

నవ్య 'దృశ్యం' పేజీలో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/PySH7NE లో చదవండి.

ప్రేక్షకులు షాక్ అవుతారు



'నా జీవితంలో మరిచిపోలేని సినిమా 'ఎ'. 26 ఏళ్ల క్రితం ఈ సినిమా విడుదలవుతున్నప్పుడు ఎంత ఉత్సాహంగా ఉన్నానో, ఇప్పుడూ అదే ఉత్సాహంతో ఉన్నాను. ఈ నెల 21న ఈ చిత్రాన్ని తెలుగులో రీ రిలీజ్ చేస్తున్నాం. థియేటర్లలో 'ఎ' సినిమాను చూసి ఇప్పటి ప్రేక్షకులు షాక్ అవుతారు' అని కన్నడ హీరో ఉపేంద్ర అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన 'ఎ' చిత్రాన్ని నిర్మాత లింగం యాదవ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో రీ రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మేకర్స్ శనివారం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకలో ఉపేంద్ర పాల్గొన్నారు.

ఇక రాజకీయాల జోలికి వెళ్లను



ఇక నుంచి తాను రాజకీయ ప్రేరేపిత కథాంశాలతో సినిమాలు చేయనని దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ చెప్పారు. గతంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల చుట్టూ అల్లుకున్న వివాదాస్పద అంశాలతో పలు సినిమాలు చేస్తూ వార్తల్లో నిలిచారు వర్మ. ఇప్పుడు ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో ఆయన తోక ముడిచినట్లు కనిపిస్తోంది. తన సినిమా ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాజకీయాలపై సినిమాలు చేయడం మానుకుంటున్నాను. ఇక నుంచి దేవుళ్లపై సినిమాలు చేస్తాను అని చెప్పారు.

అన్ని చోట్లా ఆదరిస్తున్నారు



కన్నడ హీరో యశ్ నటించిన ఓ చిత్రం తెలుగులో 'రాజధాని రౌడీ' పేరుతో విడుదలై చక్కటి ప్రేక్షకాదరణతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఆదివారం సక్సెస్‌మీట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత సంతోష్ కుమార్ మాట్లాడుతూ 'మా 'రాజధాని రౌడీ' చిత్రాన్ని 94 కేంద్రాల్లో విడుదల చేశాం. అన్ని చోట్లా మంచి వసూళ్లు వస్తున్నాయి. ప్రేక్షకులకు ధన్యవాదాలు' అన్నారు.

మంత్రి అనగానిని కలిసిన ఏపీ జేఏసీ నాయకులు

● రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని పెంచేందుకు కృషి ● రాష్ట్రాభివృద్ధిలో జేఏసీ ఉద్యోగులు అండగా నిలవాలి ● మంత్రి అనగాని



రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీ జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమేష్‌కుమార్

రేపల్లె, జూన్ 15: రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి రెవెన్యూ శాఖ ఔన్నత్యాన్ని పెంచేందుకు నిరంతరం కృషి చేస్తామని ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.రమేష్‌కుమార్ తెలిపారు. శనివారం రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఏపీజేఏసీ సంఘ నాయకులు మంగళగిరిలో కలసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ఉద్యోగస్తులు కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. నూతన ప్రభుత్వానికి జేఏసీ నాయకులు అండగా నిలిచి రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని జేఏసీ రేపల్లెను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ సెక్రటరీ పలిశెట్టి దామోదర్, ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర వైస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్, పుట్టా జాహ్నవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీ.అనుపమ, గరికపాటి బ్రహ్మయ్య, సత్యన్నారాయణ, ఏపీ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఏపీ జేఏసీ మహిళా విభాగం చైర్‌పర్సన్ పారే లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి అనగానిని కలిసిన సర్వే ఉద్యోగుల సంఘం నాయకులు

రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.చిరంజీవరావు, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, సలహాదారులు రౌతు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.సాయిబాబు, ఉపాధ్యక్షులు పి.గోపాల్, రాష్ట్ర కార్యదర్శి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రజల కోసం లోకేశ్ ప్రజాదర్బార్

● తొలి అడుగుతోనే యువనేత సంచలన నిర్ణయం ● ఉండవల్లి నివాసంలో ప్రజలను కలుసుకున్న లోకేశ్



యువతి సమస్య తెలుసుకుంటున్న లోకేశ్

తాడేపల్లి, జూన్ 15: గత ఐదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాల్లో మంగళగిరి నియోజకవర్గ ప్రజల మనసులు గెలిచిన యువనేత, మంత్రి నారా లోకేశ్ సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఇటీవల ఎన్నికల్లో రికార్డు స్థాయి మెజారిటీతో ఘన విజయం సాధించిన నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు నారా లోకేశ్ శనివారం ఉదయం 8 గంటల నుంచి ఉండవల్లిలోని తన నివాసంలో స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు తన దృష్టికి తెచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. 2019 ఎన్నికల సమయంలో లోకేశ్ ప్రజలకు అందుబాటులో ఉండరని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారు. వాస్తవానికి గత ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి పత్తా లేకుండా పోగా ఓడిపోయిన లోకేశ్ నిత్యం ప్రజల్లో ఉంటూ 29 సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలిచారు. ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో గెలిచిన లోకేశ్ నియోజకవర్గ ప్రజలకు మరింత చేరువగా ఉండాలని ప్రజాదర్బార్ నిర్వహించాలని నిర్ణయించారు. ఉండవల్లిలో ఉన్నప్పుడు రోజూ లోకేశ్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండాలని నిర్ణయించారు. లోకేశ్ వేసిన ఈ తొలి అడుగు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులకు మార్గదర్శకం కానుంది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులు తమ సమస్యలను లోకేశ్ దృష్టికి తీసుకురాగా సాధ్యమైనంతవరకు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యల పరిష్కా రానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని లోకేశ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ మంగళగిరి ప్రజల కోసం ప్రజాదర్బార్ నిర్వహించానని, నియోజకవర్గంలో అందుబాటులో ఉన్న రోజుల్లో ప్రజలను కలుస్తానని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చాలా సేవాకార్యక్రమాలు చేశానని భారీ మెజార్టీతో గెలిచిన నాపై మరింత బాధ్యత ఉందని చెప్పారు. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



ఉద్యోగావకాశాలు

→ దయానంద వేద గురుకులం, రాయపూడి గ్రామం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లాలో 6 నుండి 10వ తరగతి వరకు విద్యా బోధనకు B.Sc చదివిన ఉపాధ్యాయుడు కావలెను. సంప్ర॥ 9985978380, 9440632175. AJG-191360

→ గుంటూరులోని ప్రముఖ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు B.Tech చదివిన లేడీ టెలికాలర్స్ కావలెను. Salary 10k + Incentives. Ph : 97038 83646. AJG-184774

→ కనుమూరి హాస్పిటల్స్, గుంటూరు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సీనియర్ అకౌంటెంట్ (IP & ఇన్సూరెన్స్ బిల్లింగ్ కొరకు), నర్సింగ్ స్టాఫ్ (NICU, ICU, WARD), ఆయాలు, వార్డ్ బాయ్స్ కావలెను. సంప్ర॥ సెల్ : 9505552361, 9618877557. KC-222

→ గుంటూరు సిటీ కొత్తపేటలోని చంద్ర మెడికల్స్ నందు పని చేయుటకు సిబ్బంది 3 కావలెను. జీతం : 9000 to 13000. సంప్ర॥ 7995547155, 9246433554. AJG-191146

→ చేబ్రోలులోని మా స్కూలు నందు 6th క్లాస్ నుండి 10th క్లాస్ వరకు ఫిజిక్స్ మరియు గణితం బోధించుటానికి అనుభవం కలిగిన టీచర్స్ కావలెను. సెల్ : 9642254839. AJG-191186

→ Telugu, Hin, English, PS, Ns, social for high school and also primary classes. Need Academic Incharges, Cont: Sarojini vidyalayams pulladigunta & prathipadu Guntur(dt). 95425 47509, 9491213407. AJG-191147

→ కాలేజీ హాస్టల్ బాయ్స్‌కు ఇన్‌ఛార్జ్ కావలెను. హాస్టల్‌లో ఉండవలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించవలెను. వైష్ణవి జూనియర్ కాలేజ్, స్టేషన్ రోడ్, తెనాలి. సెల్ : 9290769284. AJG-191354

→ L.K.G. నుండి 10th Class వరకు EM అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్స్ కావలెను. శ్రీరాఘవేంద్ర విద్యానికేతన్, మారీసుపేట, తెనాలి. ఫోన్ : 9441641693. AJG-191180

→ SBI Life Insurance లో Advisory గా జాయిన్ అయి నెలకు 30K to 50K వరకు సంపాదించుకోండి Part / Full Time, సంప్ర॥ 8374660183. AJG-184199

→ గుంటూరులో బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు (P/F) వెయిటర్స్ / సప్లయర్స్ కావలెను. వసతి + భోజనం సదుపాయం కలదు. సంప్ర॥ 8143198968, 9573271161. AJG-184771

→ S.M.R. మార్కెటింగ్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డు, Opp హోలీ బోటిక్ రమ్య అపార్ట్‌మెంట్స్, ఫ్లాట్ నెంబర్ 205, గుంటూరు. 9440271577, 8309203587 RK-2393

EDUCATION

→ DSC- SGT & SC: SA : Telugu, Hindi, Maths, Social, Biology, Class Starts : 20/06/2024, శ్రీ వర్ధని కోచింగ్ సెంటర్, 2/6 బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 9440214612, 9553534072. RK-2394

SPOKEN ENGLISH

→ ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు : సులభంగా మాట్లాడండి 5 రోజులు ఆఫ్ / ఆన్‌లైన్ క్లాసులు వాట్సాప్ ద్వారా రేపటి నుండి హాజరుకాండి, ప్రామాణిక 10/4, అరండల్‌పేట, మాలకొండయ్య కాలనీ, గుంటూరు. సెల్ : 94405 39029 AJG-191145

బిజినెస్ ఆఫర్

→ నెలకు లక్ష రూపాయలు, ఆపైన 1 సం॥నకు 25 లక్షలు, ఆపైన సంపాదించవలసిన అవసరం ఉన్నాదా. అయితే ఈ నెంబరుకు కాల్ చేయండి. 9949796940. అడ్రస్ : విజయా శాండిల్ ఉడ్ ఫాం లాండ్స్, కానూరు AJB-194708

బోర్ వెల్స్

→ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7' & 8' అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. సంప్ర॥ హరిహర మహల్ ఎదురుగా L.V.R. క్లబ్ ప్రక్కన, గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-9407

చెదల నివారణ

→ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లావ్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 SAAA-754

ఫైనాన్స్

→ పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. సెల్ : 9063290864 AJD-186702

కొనబడును

→ పాత విపుల మాస పత్రికలు మరియు పాత అపరాధ పరిశోధన (అపస) మాస పత్రికలు కొనబడును. సంప్రదించండి : 9502973568 (WhatsApp also) AJG-191123

రియల్ ఎస్టేట్

→ రాజధాని, అమరావతిని ఆనుకొని ఉన్న పెదపరిమి ఇళ్లకు అనుకుని CRDA Approvalతో స్పాట్ రిజిస్ట్రేషన్, గజం 25000/- మరియు తాడికొండలో గజం 15000/-, Call : 7036701345. AJG-191140

→ శ్రీసాయి రియల్ ఎస్టేట్ & కన్సల్టెన్సీ, గుంటూరు, రాజధాని ప్రాంతాల్లో ఇల్లు, స్థలాలు, పొలాలు, అపార్ట్‌మెంట్స్, కమర్షియల్ స్థలాలు, బిల్డింగ్స్ కొను॥, అమ్మ॥ మరియు లోన్స్ కొరకు సంప్ర॥ చంద్రమౌళి నగర్, 7/2, ఎన్టీఆర్ స్టేడియం మెయిన్ గేటు ఎదురు రోడ్డు, సంప్ర॥ 98490 38672, 81869 46260. AJG-191274

స్థలం అమ్మకము

→ విజయవాడ - గన్నవరం Airport ఎదురుగా కేసరపల్లి Medha IT Park సమీపములో R.S. No. 119/3 నందు (900 + 900) 1800 Sq. Yards Site అమ్మకం. సంప్ర : 95029 69855 AJB-034

PLOTS FOR SALE

→ రాజధాని, అమరావతి-ధరణి కోట బుద్దుని విగ్రహానికి దగ్గరలో MSL డెవలపర్స్ వారి బృందావనం, CRDA అప్రూవల్ లే అవుట్‌లో 317 చ.గ. నుండి 632 చ.గ.ల వరకు ఓపెన్ ప్లాట్లు అమ్మకమునకు కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 99485 58089. AJG-71

→ రాజధాని గుంటూరు విజయవాడలో 15 వెంచర్లలో CRDA ప్లాట్స్ పూలింగ్ ల్యాండ్స్ అపార్ట్‌మెంట్స్ మీకు అందుబాటు ధరలలో కలవు. సెల్: 93904 51999 AJO-183929

ఇల్లు అమ్మకము

→ తెనాలి సంఘం జాగర్లమూడి 156 గ.లలో నూతనంగా నిర్మించి గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త దాబా ఇల్లు అమ్మకమునకు కలదు. సెల్ : 9949619655. AJG-191359

FLAT FOR SALE

→ దేవాపురం, 3వ లైను, ఆకుల రెసిడెన్సీ FF2- 1200 Sft, 2BHK, పూజ గది, కిచెన్ తూర్పు ఫేస్, 1 కార్ పార్కింగ్‌తో అమ్మకం. సంప్ర॥ 8309115723. AAA-9437

→ Maha Towers Inner Ring RD, Near YSR Statue Fully furnished 3Bhk, 3BR, 2538 sft with 404. 44 yds share 2 car parking. Cont: 8309115723. AAA-9436

→ గుంటూరు అమరావతి రోడ్డు శివగ్రీన్ వ్యాలీలో 3BHK, 202 ఫ్లాట్, బ్లాక్ 1600 అ॥, తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్, కార్ పార్కింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 98499 73373. AAA-9435

→ గుంటూరు, బ్రాడీపేట 6/7, ఎం.జి.హై స్కూల్ వెనుక, రాజ్యలక్ష్మీ శారద నివాస్ Flt.No: 3C, 1200 Sft (కమాన్ కలిపి), 1100 Sft ప్లింత్ ఏరియా, 2bhk- జనరేటర్, లిఫ్ట్, 4 వీలర్ పార్కింగ్, టూ వీలర్ పార్కింగ్, సీసీ టీవీ సౌకర్యం కలవు. సంప్ర॥ 9705908024. AJG-191132

→ గుంటూరు, విద్యానగర్ 3/10వ లైనులో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 2800 చ.అ.ల 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 95427 57575 AAA-9207

→ గుంటూరు, కొరిటెపాడు సాయిబాబా రోడ్ 4వలైనులో శ్రీ భార్గవ కన్‌స్ట్రక్షన్స్ నందు 1150 2 bhk & 1660 3bhk ఫ్లాట్స్ ఫుల్ ఫినిషెడ్, రెడీ టు అక్యూపై. 7989456509, 95427 57575 AAA-9208

→ గొప్ప సువర్ణావకాశం ! అమరావతి రాజధానిలో తూర్పు, పడమర ఫేసింగ్‌లలో 1050 మరియు 1100 చ.అ.ల 2BHK, ఫ్లాట్స్ అమ్మకం. చ.అ. 3,499/-లకే 2 A/C లు ఫ్రీ, ఈ అవకాశం 15/06/24 వరకు మాత్రమే. సంప్ర॥ 98660 30052, 94407 57597. NAM-63

→ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గరలో రెడీ టూ ఆక్యూపై 3BHK - 2400 Sft, 2BHK - 1150 Sft, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర॥ 9490960449. AA-818

అద్దెకు

→ అరండల్‌పేట, 13/2 షాపు/ఆఫీసు మొదటి రెండవ అంతస్తులు attached bathrooms : 9490187580 AJH-0291

కమర్షియల్

→ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలోని బిల్డింగ్ స్కూల్స్ / కాలేజి / హాస్టల్స్‌కు అనువైనది. అమ్మకం / అద్దెకు. సంప్ర॥ 9440220551, 85005 14024 AJG-191172

లీకేజీ సమస్యలా?

→ బాత్ రూమ్ లీకేజ్ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-191115

బిల్డింగ్ డిమాలిష్

→ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్ర॥ 97032 90782, 9700442419 SAAA-757

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతాం

● వరికపూడిశెల, లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తాం ● మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, జూన్ 15: పల్నాడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పుతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన తరువాత శనివారం మొట్టమొదటిసారిగా ఆయన భారీ విజయోత్సవ ర్యాలీతో మాచర్ల నియోజకవర్గంలో అడుగుపెట్టారు. మాచర్ల పట్టణ శివారులోని రాయవరం జంక్షన్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఘన విజయాన్ని అందించిన మాచర్ల నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. ఈ రాష్ట్రానికి అభివృద్ధి కావాలి. బానిస సంకెళ్ల నుంచి బయటపడాలనే ఉద్దేశ్యంతో ప్రజలంతా ఎన్డీఏ కూటమికి అఖండ మెజార్టీతో 164 సీట్లు అందించి ఆశీర్వదించారన్నారు. తమ ప్రభుత్వం రాజధాని, నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ప్రత్యేకంగా వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తి చేస్తామన్నారు. బుగ్గవాగు నుంచి మాచర్ల పట్టణానికి మంచినీటిని అందిస్తామన్నారు. పేదలు, గర్భిణుల కోసం పట్టణంలో మెరుగైన వైద్యసేవలను అందించేందుకు 100 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పల్నాడు ప్రాంతానికి వీలైనన్నీ విద్యా సంస్థలు తీసుకొస్తామన్నారు. మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. పట్టణంలో మహిళల కోసం మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో అనుపు, జెర్రివాగు, పేటసన్నిగండ్ల, ధర్మవరం లిఫ్ట్ ఇరిగేషన్లను పూర్తి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయాలకు దూరంగా ఉంటానన్నారని, మాట మీద ఎంత వరకు నిలబడతారో చూద్దామన్నారు. దుర్గి మిర్చి యార్డును అభివృద్ధి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కుడి కాలువ ద్వారా అవకాశం ఉన్న చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేస్తామన్నారు. వైసీపీ కవ్వింపు చర్యలకు పాల్పడుతోందని, పద్ధతి మార్చుకోకపోతే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.



చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పల్లారావు

జగన్ మద్యం అక్రమాలు, అరాచకాలపై
దర్యాప్తు అవసరం

● ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట అర్బన్, జూన్ 15: మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మద్యం అక్రమాలు, అరాచకాలపై లోతైన దర్యాప్తు అవసరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. కేవలం తన అక్రమార్జన కోసం లక్షల మంది ప్రజల ఆరోగ్యాన్ని బలిపీఠం పైకి నెట్టిన దుర్మార్గులకు తగిన శాస్త్రి జరిగితీరాలన్నారు. ఇదే సమయంలో ఐదు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని గుల్లచేసిన జే బ్రాండ్ మద్యం దుష్పరిణామాలపై గ్రామ గ్రామాన అధ్యయనాలు చేయించి తగిన దిద్దుపాటు చర్యలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందన్నారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి ఐదు సంతకాలతోనే రాష్ట్ర వ్యాప్తంగా సంబరాల వాతావరణం తీసుకువచ్చిన చంద్రబాబుకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఐదు నిర్ణయాల ద్వారా సీఎం అంటే ప్రజాసేవకుడు అని చంద్రబాబు చాటిచెప్పారని ప్రత్తిపాటి కితాబు ఇచ్చారు. ఐదు సంవత్సరాల క్రితం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలుపెట్టిన సైకోకు, మొదటి రోజే ప్రజల మనసులు చూరగొన్న సంక్షేమ సారథికి మధ్యనున్న తేడాను అందరూ గమనిస్తున్నారన్నారు.

రోడ్డు ప్రమాదంలో
ముగ్గురు గుంటూరు జిల్లా వాసుల మృతి

చెన్నై, జూన్ 15(ఆంధ్రజ్యోతి): తిరువణ్ణామలై జిల్లాలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గుంటూరు జిల్లా వాసులు మృతి చెందారు. గుంటూరు జిల్లాకు చెందిన శశిధర్ (39), తన బంధువులతో కలసి తిరువణ్ణామలై అన్నామలైయార్ ఆలయానికి కారులో బయలుదేరారు. తిరువణ్ణామలై జిల్లా వసూలు గ్రామం వద్ద అదుపు తప్పిన వాహనం రోడ్డుపక్కనే వున్న చింతచెట్టును వేగంగా ఢీకొంది. ఈ ఘటనలో వాహనం నుజ్జునుజ్జు కాగా, శశిధర్ భార్య కల్యాణి(33), కుమార్తె రిషిత(8), బంధువు రవి(24) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. కారు డ్రైవింగ్ చేసిన శశిధర్, ఆయన కుమారుడు రామచంద్ర(11), బంధువు ఈశ్వరి(62) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కారు శిధిలాల మధ్య వున్న మృతదేహాలను వెలికితీసి, క్షతగాత్రులను తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్యకళాశాలకు తరలించారు.

టీడీపీ కార్యకర్తపై
మోపిదేవి అనుచరులు దాడి



దాడికి గురైన బొమ్మిడి నాగరాజు

రేపల్లె, జూన్ 15: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాభావానికి గురికావటంతో జీర్ణించుకోలేని మోపిదేవి అనుచరులు శనివారం ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన టీడీపీ నాయకులపై హత్యాయత్నం చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నిజాంపట్నం గ్రామంలో టీడీపీ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అనుచరుడు బొమ్మిడి నాగరాజుపై మోపిదేవి అనుచరులైన మోపిదేవి చరణ్, కన్నా నాగబాబు, మచ్చా మల్లికార్జున, బి.వెంకటవర్మ, సన్నీ అనే వ్యక్తులు కర్రలు, రాడ్లతో తీవ్రంగా గాయపరిచారు. చుట్టుపక్కల వారు చూసి కేకలు వెయ్యటంతో వైసీపీ మూకలు పారిపోయారు. వళ్ళంతా రక్తంతో నాగరాజును హుటాహుటిన రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. వైద్యులు చికిత్స అందించారు. రూరల్ సీఐ మల్లికార్జునరావు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న దాడిగల కారణాలపై నాగరాజును అడిగి తెలుసుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో
స్పాట్ అడ్మిషన్లు

గుంటూరు(విద్య), జూన్ 15: ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ(వెంకటగిరి) కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థలో హ్యాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ టెక్నాలజీలో 3 సంవత్సరాల డిప్లొమా కోర్సులో శిక్షణ ఇచ్చి కేంద్ర ప్రభుత్వ జౌళిశాఖ వారిచే సర్టిఫికెట్స్ జారీ చేస్తారు. ఈ సంస్థలో దక్షిణ భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, పాండిచ్చేరి రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు ప్రవేశాలు కల్పించబడతాయి. ఇతర సమాచారం కోసం, స్పాట్ అడ్మిషన్ల కోసం 9441795408, 9866169908, 9010243054 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.80 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	150, 159,170
చికెన్ విత్ స్కిన్	290.00
చికెన్ స్కిన్ లెస్	300.00

టిప్పర్ చెట్టుకు ఢీకొని
డ్రైవర్ మృతి



మృతి చెందిన డ్రైవర్ లక్ష్మయ్య

వినుకొండటౌన్, జూన్ 15: ప్రమాదవశాత్తు టిప్పర్ చెట్టుకు ఢీకొని డ్రైవర్ మృతి చెందిన ఘటన మండలంలోని శివాపురం సమీపంలోని మామిడి తోటవద్ద శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రకాశం జిల్లా, త్రిపురాంతకం మండలం ఎండ్లూరివారి పాలెం చెందిన కొల్లి లక్ష్మయ్య (45) గ్రామ సమీపంలోని ఇటుకల మట్టిని టిప్పర్ సాయంతో వినుకొండలో అన్‌లోడ్ చేశారు. తిరిగి స్వగ్రామానికి ప్రయాణిస్తుండగా శనివారం తెల్లవారుజాము శివాపురం సమీపంలోని మామిడి తోటవద్ద ప్రమాదవశాత్తు టిప్పర్ చెట్టుకు ఢీ కొనడంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాకు తరలించారు. మృతుడికి భార్య పేరమ్మ, ఇరువురు కుమారులు ఉన్నారు.



ఎమ్మెల్యే ప్రవీణ్‌ను అభినందిస్తున్న పల్నాడు జిల్లా కాపునాడు నేతలు

ప్రజల రుణం తీర్చుకుంటా..

● పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అమరావతి, జూన్ 15: అత్యధిక మెజారిటీతో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శనివారం గుంటూరులోని తన కార్యాలయంలో పల్నాడుజిల్లా కాపునాడు అధ్యక్షుడు, టీడీపీ నేత పోలిశెట్టి వెంకటసత్యనారాయణ తన అనుచరులతో ఎమ్మెల్యే భాష్యంప్రవీణ్‌కు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ వారితో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారిస్తానన్నారు. అమరావతిని పర్యాటకంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వ చేతగాని తనంతో నిలిచిపోయిన రహదారుల నిర్మాణంపై దృష్టిసారిస్తానన్నారు. పెదకూరపాడు నియోజకవ ర్గంలో కాపు సామాజిక వర్గం అందించిన సహకారం అభినందనీయమన్నారు. ప్రవీణ్‌ను కలిశిన వారిలో కాపునాడు నేతలు ఎంవీ రమేష్, పీ.సాయిబాబు, ఆనంద్, ఏ.వెంకటనారాయణ, ఆర్.సత్యనారాయణ ఉన్నారు. అనంతరం మండల పరిషత్ అధ్యక్షుడు మేకల హనుమంతరావు, ఎంపీడీవో రాణి, పంచాయతీ కార్యదర్శులు ఎమ్మెల్యేను కలసి అభినందనలు తెలియజేశారు.

నియోజకవర్గ అభివృద్ధే తన ఎజెండా.. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

బెల్లంకొండ:శనివారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో బెల్లంకొండ మండల టీడీపీ నాయకులతో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సమావేశమయ్యారు. గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డితో కలసి ప్రవీణ్ మాట్లాడుతూ బెల్లంకొండ మండలం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా తన వద్దకు వచ్చి సమస్యలను విన్నవించవచ్చని అన్నారు. గ్రామ, మండల ప్రాంతాల్లోని సమస్యలను స్థానిక నేతల ద్వారా తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. త్వరలో బెల్లంకొండ మండలంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఎగుంజా గంగారావు, సర్పంచ్ జ్యోతి సముద్రం తదితరులు పాల్గొన్నారు.



దాచేపల్లిలో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కూటమి నాయకులు

అధినేతల చిత్రపటాలకు క్షీరాభిషేకం

గురజాలటౌన్, జూన్ 15: ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వంగలపూడి అనితకు మంత్రి వర్గంలో చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం మండలంలోని గంగవరంలో ఎస్సీ నేతల ఆధ్వర్యాన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి అండగా నిలిచింది టీడీపీనే అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి పదవులిచ్చారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ నేతలు, కూటమి నేతలు పాల్గొన్నారు.

దాచేపల్లి : నారాయణపురంలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కూటమి కార్యకర్తలు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్‌ల పునరుద్ధరణ, పెన్షన్ రూ.4 వేలకు పెంపు, స్కిల్ డెవలప్‌మెంట్‌పై సంతకాలు చేసి ఆయా వర్గాలలో మానసిక స్థైర్యాన్ని కల్పించారన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు నర్రా పుల్లయ్య, వేముల తిరుమలకుమార్, బెల్లంకొండ భద్రి, అక్కినపల్లి బాలయ్య, పగడాల భాస్కరరావు, కొప్పుల గిరి, బొమ్మిరెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు ఫైల్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంతకం చేయడాన్ని అభినందిస్తూ శనివారం గాంధీ చౌక్‌లో టీడీపీ నేతలు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, జవ్వాజి రామ్మోహనరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, దివ్వెల శ్రీను, దేవతి శివ ప్రసాదు, బచ్చు కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలకు కూటమి నేతల పాదయాత్ర

నకరికల్లు, జూన్ 15 : రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటైనందున కూటమి నేతలు శనివారం మండలంలోని కుంకలగుంట నుంచి అడ్డరోడ్డు అభయాంజనేయ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. పొంగళ్ళు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, ఆవుల సుబ్బయ్య అంకారావు, ప్రమీల, శ్రీనివాసరావు, మస్తాన్‌రావు, సిద్దయ్య, వెంకయ్య, వెంకటరావు, మిజ్జం మహాలక్ష్మి, మాదినీడి సుజాత తదితరులు పాల్గొన్నారు.

మాచవరం: కూటమి విజయంతో మండలంలోని మోర్జంపాడు గ్రామానికి చెందిన టీడీపీ శ్రేణులు బుగ్గమల్లేశ్వరస్వామి దేవాలయానికి శనివారం పాదయాత్రగావెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దున్నా చెన్నయ్య చౌదరి, ని గడిపూడి శ్రీకాంత్, గద్దె శ్రీకాంత్, గడిపూడి సైదయ్య, పాపయ్య, నీలం శ్రీనివాసరావు, గుర్రం నరేష్, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించటంతో పాటు పెదకూరపాడు ఎమ్మెల్యేగా భాష్యం ప్రవీణ్ విజయం సాధించినందుకు మండలంలోని పీసపాడు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు శనివారం రాత్రి పాదయాత్రగా కృష్ణాజిల్లా వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వద్దకు బయలు దేరారు. పాదయాత్రను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మరదలు దీప్తి, ఆయన చెల్లెలు శివరంజని ప్రారంభించారు. పాదయాత్రలో కంచేటి నరసింహారావుతో పాటు టీడీపీ నాయకులు నేలవల్లి భూపతిరావు, ముప్పవరపు సురేష్, ఖాళీ ప్రసాదు, గంగాధరరావు, కోటేశ్వరరావుతో పాటు పలువురు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచవరం: గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గెలుపొందితే ఆకురాజుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంలో 101కొబ్బరికాయలు కొడతానని మాచవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నాయకులు షేక్ దావల్సా మొక్కుకోగా శనివారం ఆలయం వద్దకు వెళ్లి మొక్కు చెల్లించుకున్నారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జీ గురునాథబాబు

చోరీ సొత్తు స్వాధీనం .. నిందితుడి అరెస్టు

క్రోసూరు, జూన్ 15 : మండలంలోని దొడ్లేరు గ్రామంలో రెండు రోజుల క్రితం చోరీకి గురైన సుమారు రూ.10 లక్షల విలువ చేసే సొత్తుని స్వాధీనం చేసుకొని నిందితుడిని అరెస్టు చేసినట్టు సత్తెనపల్లి డీఎస్పీ జీ గురునాథబాబు తెలిపారు. శనివారం క్రోసూరు పోలీసు స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన నిందితుడు సురేష్ 13వతేదీ రాత్రి దొడ్లేరు గ్రామానికి చెందిన పోసిపోగు ఆంధ్రాబాబు ఇంటిలోకి ప్రవేశించి ట్రంకు పెట్టెలో ఉన్న 155.950 గ్రాముల బంగారం, 132 గ్రాముల వెండి, రూ 3500 నగదు, సెల్‌ఫోన్ చోరీ చేసినట్టు తెలిపారు. వీటివిలువ రూ.10,38,500 ఉంటుందన్నారు. నిందితుడిని శనివారం ఉదయం అనంతవరం గ్రామంలోని మెయిన్ బజారులో అరెస్టు చేశామన్నారు. నిందితుడు సురేష్ గతంలోనూ పలు చోరీ కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడని, జైలుకు కూడా వెళ్ళి వచ్చినట్టు తెలిపారు. నిందితుడు సురేష్‌ను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరిచినట్టు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేయడంలో ప్రతిభకనబరిచిన సీఐ మంగారావు, ఎస్ఐ మహమ్మద్ షఫీలతో పాటు సిబ్బంది దాసు, సత్యం రాజు, రామకోటేశ్వరరావు, రమేష్ బాబు, జానీలను డీఎస్పీ అభినందించారు.



దుర్గిలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి విజయోత్సవ ర్యాలీలో జనసందోహం



మాచర్ల పట్టణంలో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

బ్రహ్మన్నకు బ్రహ్మరథం

● పండుగను తలపించిన విజయోత్సవ ర్యాలీ

● గజ మాలలు, మంగళ హారతులతో ఘన స్వాగతం

● భారీగా హాజరైన కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు

కారంపూడి / దుర్గి, జూన్ 15: మాచర్ల గడ్డపై భారీ మెజార్టీతో విజయం సాధించి మొట్టమొదటి సారిగా మాచర్లకు వస్తున్న మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డికి కూటమి నేతలు బ్రహ్మరథం పట్టారు. వేలాది ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీగా శనివారం బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. మహిళలు వీర తిలకం దిద్దుతూ గుమ్మడి కాయలు తిప్పి అభిమానం చాటుకున్నారు. భారీ గజమాలలు, ఫ్లెక్సీలు, పసుపు జెండాలు రహదారులను నింపేశారు. డీజే చప్పుళ్లు, బాణాసంచా కాల్పులతో మోత మోగించారు. అడుగుతీసి అడుగు వేయాలంటే గంటల సమయం పట్టింది. ప్రజల ఆప్యాయత, ఆదరాభిమానాలకు బ్రహ్మారెడ్డి మురిసిపోయారు.

తొలుత కారంపూడిమండలం పేటసన్నిగండ్ల ప్రధాన రహదారిలోని ప్రసన్నాంజనేయస్వామి ఆల యం వద్ద పూజలు నిర్వహించారు. అక్కడేవున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీకి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడానికి మాచర్ల ప్రజలు చూపించిన ఆప్యాయత, ఆదరణ మర్చిపోలేనని అన్నారు. గత ఎమ్మెల్యే పీఆర్కే సామ్రాజ్యాన్ని మాచర్ల నియోజకవర్గ ప్రజలు బద్ధలు కొట్టారని, దీంతో రాక్షస పాలన అంతమైందన్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం కారంపూడిలో జరిగిన విధ్వంసంలో జైలు పాలయిన, ఆస్తినష్టం కలిగిన కుటుంబాలకు అండగా నిలుస్తానన్నారు. వరికపూడిశెలకు మంజూరైన నిధులు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి విడుదలయ్యేలా చేసి ప్రాజెక్ట్ పూర్తయ్యేలా చూస్తానని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించారన్నారు. అనంతరం ఒప్పిచర్ల, నరమాలపాడు గ్రామాల మీదుగా దుర్గి మండలానికి వెళ్లారు.



దుర్గిలోనూ కూటమి నేతలు గజమాలలు వేస్తూ, బాణాసంచాలు పేల్చుతూ ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలికారు. రహదారి పొడవునా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీ మధ్య కార్యకర్తల నినాదాల హోరుతో ఆ ప్రాంతం ప్రతిధ్వనించింది. టెడ్డీబీర్ వేషదారణలో ఓ యువకుడు అందరినీ ఆకర్షించాడు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రహ్మారెడ్డికి రాజీనామాలు చేసిన వలంటీర్ల వినతి

రెంటచింతల : సార్వత్రిక ఎన్నికల ముందు అప్పటి అధికార పార్టీ నేతల ఒత్తిళ్ళతో వలంటీర్ల ఉద్యోగాలకు రాజీనామా చేశామని, మళ్లీ తమను విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ వలంటీర్లు పలువురు ఎమ్మెల్యే బ్రహ్మా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బ్రహ్మారెడ్డి స్పందిస్తూ ఈ విషయం మాచర్ల నియోజకవర్గానికే పరిమితం కాలేదని, అయినా సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు.

మాచర్లలో జనసందోహం ..

మాచర్లరూరల్: సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన జూలకంటి బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యునిగా మొదటిసారి శనివారం నియోజకవర్గ కేంద్రంలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా పూలవర్షం కురిపించారు. డీజే చప్పుళ్లు, బాణా సంచా కాల్పులతో మోతమోగించారు. ప్రతిగ్రామంలో కూటమి నేతలు, కార్యకర్తలు భారీ గజమాలలతో స్వాగతించారు. మొదటగా నియోజకవర్గంలోని కారంపూడి మండలం పేటసన్నిగండ్లకు చేరుకున్నారు. అక్కడి నుంచి ఒప్పిచర్ల, నరమాలపాడు, దుర్గి మండలం మీదుగా మాచర్లకు చేరుకున్నారు. పట్టణ శివారులోని రాయవరం జంక్షన్ నుంచి 3 కి.మీ.లు మేర మాచర్ల పట్టణంలోకి రావడానికి నాలుగు గంటలు పట్టింది. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో తెలుగు యువత మాచర్ల పట్టణ అధ్యక్షుడు బాబుఖాన్ ఆధ్వర్యాన అరిటికాయలగెలల భారీ మాలతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి స్వాగతం పలికారు. పట్టణంలోని అన్న క్యాంటీన్ వద్ద పులిహోర పంపిణీచేశారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మా చర్ల పట్టణం నుంచి వెల్దుర్తి మండలానికి వెళ్లారు. కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దుర్గిలో నృత్యాలు చేస్తున్న మహిళలు



విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు



కూటమి కార్యకర్తల విజయోత్సాహం

బహిరంగ ప్రదేశాల్లో జంతువధ నిషేధం

● మునిసిపల్ కమిషనర్ వెంకటదాసు

మాచర్ల రూరల్, జూన్ 15: బహిరంగ ప్రదేశాల్లో, అనుమతులు లేని జంతు వధశాలల వద్ద జంతువులను వధించడం చట్టరీత్యా నేరమని మునిసిపల్ కమిషనర్ వెంకటదాసు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 17న బక్రీదు సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా గోవులను, దూడలను, 14 ఏళ్లలోపు ఎద్దు, దున్న, గేదెలను వధించకూడదన్నారు. ప్రభుత్వ పశువైద్యులు ధ్రువీకరించిన వాటిని మాత్రమే వధించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలను అనుసరించి లైసెన్సు పొందిన వధశాలల్లోనే జంతువులను వధించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసు

సత్తెనపల్లి, జూన్ 15: సత్తెనపల్లి ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలానికి ఈనెల 21న ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు బయలు దేరి వెళ్తుందని డిపో మేనేజర్ జీఎస్ విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 22వ తేదీ అరుణాచలం గిరి ప్రదక్షణ, దర్శనం అనంతరం అదే రోజు కంచి వెళ్ళి అక్కడి నుంచి 23వ తేదీ ఉదయానికి బస్సు సత్తెనపల్లి వస్తుందన్నారు. రాను పోను టిక్కెట్ ధర రూ.2వేలు మాత్రమేనని ఆయన తెలిపారు. సత్తెనపల్లి పరిసర ప్రాంతాల్లోని యాత్రికులు, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ జీఎస్ విజయకుమార్ కోరారు.

హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

సత్తెనపల్లి, జూన్ 15 : హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో జాబ్ మేళాను నిర్వహించారు. మేళాలో పాల్గొన్న కేఎల్ యూనివర్శిటీ అసోసియేట్ డీన్, ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూతు రమ్య మాట్లాడుతూ యువత తమ చదువును సార్థకం చేసుకోవాలన్నారు. సంపద అనేది ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరు తమ భవిష్యత్ కోసం ఎదగాలన్నారు. స్కాలర్స్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ఫౌండేషన్ అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబులు మాట్లాడారు. 210 మంది నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు కార్యక్రమంలో కే శ్రీనివాస్, ఉదయ్ భాస్కర్, లక్ష్మి, సురేష్, నర్మద, బాబి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో

సీఎం, డిప్యూటీ సీఎంల ఫోటోలు

● ప్రభుత్వ నిర్ణయంపై కాపు సంఘం హర్షం

రాజుపాలెం,జూన్15: రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఫోటోతో పాటు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ ఫోటో కూడా ఉండేలా చూడాలని తీసుకున్న ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో ఆదర్శప్రాయమైనదని, అభినందనీయమైనదని కాపు సంఘం మండల అధ్యక్షుడు పులిబండ్ల సాంబశివరావు అన్నారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ కూటమి విజయానికి తీవ్రంగా కృషి చేసిన పవన్‌కల్యాణ్‌కు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటంతోపాటు 8 మంది బీసీ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమన్యాయం పాటించారని కొనియాడారు. పాలనలో ఎంతో అనుభవం ఉండటంతో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

సత్తెనపల్లి, జూన్ 15 : టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్‌ల ప్రారంభానికి జీవో జారీ చేయటంతో మునిసిపల్ కమిషనర్ షమ్మి ఆధ్వర్యంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది శనివారం తాలూకా సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఐదు సంవత్సరాలుగా అన్న క్యాంటీన్ మూత పడి ఉంది. నూతన ప్రభుత్వం ఆదేశాలతో క్యాంటీన్‌ను తెరిపించి శుభ్రంచేయించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో త్వరలో అన్నక్యాంటీన్ ప్రారంభం కానుంది.

టీడీపీలోనే యాదవులకు గుర్తింపు

సత్తెనపల్లి, జూన్ 15 : టీడీపీలోనే యాదవులకు గుర్తింపు అని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు రాఘవ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీడీపీ స్థాపించిన దగ్గర నుంచి నేటి వరకు యాదవులకు రాజ్యాధికారంలో టీడీపీ భాగస్వామ్యం కల్పిస్తుందన్నారు. మూడు మంత్రి పదవులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవి యాదవులకు ఇవ్వటం సంతోషకరమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సగం పనులతోనే సరి !

● కోడ్ ఉన్నప్పటికీ హడావుడిగా పనులు ప్రారంభం


● ఎన్నికల అనంతరం వదిలేసిన వైనం

● ఓట్ల కోసం మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నిర్వాకం

● జీ హుజూర్ అంటూ.. వంతపాడిన అధికారులు

పిడుగురాళ్ల, జూన్ 15: ఎలాగైనా అధికారంలోకి రావాలంటే నాలుగు ఓట్లు వేయించాల్సిందే.. అన్న మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆదేశాలను పిడుగురాళ్ల మునిసిపల్ అధికారులు తుచా తప్పకుండా పాటించేశారు. అప్పటిదాకా మొదలుపెట్టని సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైన్స్, బోర్‌వెల్స్, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులను ఎన్నికల కోడ్ వెలువడిన అనంతరం మొదలుపెట్టారు.

పిడుగురాళ్ల పురపాలక సంఘం అధికారులు అప్పటి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చేందుకు మునిసిపాలిటీ పరిధిలో 33 పనులను ఎన్నికల కోడ్ అనంతరం ప్రారంభించి, కోడ్‌కు ముందే పనులు మొదలు పెట్టినట్లుగా రికార్డుల్లో చూపించారు. ఆయా పనులకు మొత్తం రూ.8.50 కోట్లను గడపగడపకు మన ప్రభుత్వం పథకం కింద నిధుల మంజూరు ఎప్పుడో జరిగినప్పటికీ ఎన్నికలకు ముందు పనులు పూర్తిచేసినట్లు ప్రజలను మభ్యపెట్టేందుకు అధికారులు నానా తాపత్రయ పడ్డారు.



సంజీవరెడ్డినగర్‌లో కోడ్‌కు కొద్దిరోజుల ముందే వేసిన సిమెంట్ రోడ్డు

పిడుగురాళ్ల, దాచేపల్లి, గురజాల పట్టణాలలో ఎన్నికల కోడ్‌కు ముందే ప్రోగ్రెస్‌లో వున్నట్లు కొన్ని పనులను అధికారులు నామ్‌కేవాస్తిగా చూపించారు. సుమారు రూ.15 కోట్ల పైగా నిధుల పనులను ఎన్నికల కోడ్‌కు అమలులో వుండగానే హడావుడిగా ప్రారంభించారు. ఈలోగా ఎన్నికలు ప్రక్రియ ముగియడంతో అధికారులు అప్పటికే సగంసగం పూర్తయిన పనులను ఎక్కడికక్కడ వదిలేశారు. పిడుగురాళ్లలోని సంజీవరెడ్డి నగర్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలలో సీసీ రోడ్లు హడావుడిగా మొదలుపెట్టి తీరా ఎన్నికలయ్యాక సగం సగంగా మిగిలిన పనులను ఎక్కడికక్కడే వదిలేశారు. మునిసిపల్ అధికారుల ఈ తీరుపై పుర ప్రజలు బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు

రాజీ మార్గమే రాజ మార్గం

సత్తెనపల్లి, జూన్ 15 : రాజీ మార్గమే రాజ మార్గమని సీనియర్ సివిల్ జడ్జి సీహెచ్ వెంకటనాగ శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 29న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై సత్తెనపల్లి న్యాయస్థానాల పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్‌ల ఎస్ఐలు, సీఐలతో శనివారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌ల పరిధిలో రాజీ పడదగిన కేసులన్నీ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ముందుగా ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో రాజీ పడదగిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో న్యాయమూర్తులు కౌసిక్ హుస్సేన్, ప్రియదర్శిని, మహమ్మద్ గౌస్, సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలపై దృష్టి సారించండి

● గురజాల ఆర్డీవోతో ఎమ్మెల్యే యరపతినేని



ఎమ్మెల్యే యరపతినేనికి మొక్కను బహూకరిస్తున్న ఆర్డీవో

పిడుగురాళ్ల, జూన్ 15: గురజాల నియోజకవర్గ పరిధిలో రెవెన్యూ సమస్యల అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించేలా చూడాలని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురజాల ఆర్డీవో రమణాకాంత్‌రెడ్డి కి సూచించారు. శనివారం యరపతినేని శ్రీనివాసరావును గుంటూరులోని ఆయనకార్యాలయంలో ఆర్డీవో రమణాకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని, రైతు సమస్యలు, విద్యార్థుల సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలు మంజూరు చేసే సందర్భంలో ఏ ఒక్కరిని రెవెన్యూ కార్యాలయం చుట్టూ పదేపదే తిప్పవద్దని ఆర్డీవోకు ఎమ్మెల్యే యరపతినేని సూచించారు.

మహాకవి శ్రీశ్రీకి ఘన నివాళులు

క్రోసూరు, జూన్ 15 : విప్లవ రచయిత, మహాకవి కవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) వర్ధంతిని శనివారం క్రోసూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీశ్రీ తన రచనల ద్వారా ఎంతో మందిని ఉత్తేజితులను చేసి సమాజ అభ్యుదయానికి పాటుపడే విధంగా కృషిచేశారన్నారు. ముఖ్యంగా కార్మికులు, కర్షకులు, పలు ట్రేడ్ యూనియన్‌ల నాయకులు శ్రీశ్రీ రచనల పట్ల ఉత్తేజితులై ఐక్య ఉద్యమాలకు నాంది పలికారన్నారు. కార్యక్రమంలో శ్రీశ్రీ అభిమానులు రొంపిచర్ల రామచంద్ర ప్రసాదు, కే అంజిరెడ్డి, బొప్పూడి రమేష్, మన్నెం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగి సేవానాయక్ మృతి

రెంటచింతల, జూన్ 15: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్న ఇస్లావత్ సేవానాయక్ శనివారం ఉదయం గుంటూరులోని సమగ్ర ప్రభుత్వ వైద్య శాలలో మృతి చెందాడు. సివిల్ విభాగం నుంచి మెకానికల్ విభాగానికి మార్చమని పలుమార్లు కోరగా ఉన్నతాధికారులు అంగీకరించినా సెక్షన్ ఆఫీసర్ అంగీకరించకపోవడంతో మనస్థాపం చెంది గడ్డి మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రాజెక్టు ఎస్ఈ వేంకటరమణ, ఈఈలు సుబ్రమణ్యం, నాగరాజు, యూనియన్ నేతలు సుబ్బారావు, వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, నగుణరావులు సంతాపం వ్యక్తం చేశారు. తల్లి ముత్యాలమ్మ మృతితో కారుణ్య నియామకంతో 7 సంవత్సరాల క్రితం సేవానాయక్ ఉద్యోగంలో చేరారు.

చంద్రమౌళేశ్వరునికి చండీ హోమం

నకరికల్లు, జూన్ 15 : నరసింగపాడులో ఉన్న గంగా అన్నపూర్ణ సమేత మరకత లింగ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని చివరి రోజు వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని విశేషంగా అలంకరించారు. చండీ హోమం నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాస శర్మ నిర్వహించారు.

హోంమంత్రి అనితకు అభినందనలు

నకరికల్లు, జూన్ 15 : కూటమి ప్రభుత్వంలో వంగలపూడి అనితను హోం శాఖ మంత్రిగా నియమించటంతో నకరికల్లు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనుమూరి డానియేలు, ఎస్సీ సెల్ నేతలు ఆమెకు శనివారం ఒక ప్రకటనలో ఆమెకు అభినందనలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీలోనే మాదిగలకు సముచితస్థానం లభిస్తున్నదని ఈ సంద ర్భంగా మరోసారి రుజువైందని డానియేలు అన్నారు. మాదిగలు ఎప్పుడూ టీడీపీ వెంటే ఉంటారన్నారు. కార్యక్రమంలో గుజ్జుల పౌలు, మందా బాబు, కండ్లకుంట జక్రయ్య, నందిగం ఇసాక్, కొత్తపల్లి ప్రసాదరావు, డీ మహేష్, మందా నాని తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ స్ర్కీనింగ్‌పై ముగిసిన శిక్షణ

సత్తెనపల్లి, జూన్ 15 : స్థానిక ఏరియా వైద్యశాలలో మూడు రోజులుగా క్యాన్సర్ స్ర్కీనింగ్‌పై మొదటి బ్యాచ్‌కి జరుగుతున్న శిక్షణా కార్యక్రమం శనివారంతో ముగిసింది. శిక్షణలో పాల్గొన్న డాక్టర్ సుజాత నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, రక్తపోటు తదితర అంశాల గురించి డాక్టర్లు, సిబ్బందికి వివరించారు. పౌష్టికాహార లోపం నుంచి రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధుల వరకు మహిళలు రకరకాల అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, సిబ్బంది మహిళలను చైతన్యవంతులను చేసి వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ జెఫ్రీ హిమాం బీ, డాక్టర్ బీ.రవి, సూపరింటెండెంట్ డాక్టర్‌బీ.లక్ష్మణరావు, ఆర్ఎంవో డాక్టర్ శోభారాణి, నర్సింగ్ సూపరింటెండ్ డాక్టర్ రాధ, డాక్టర్ కే అనూష, డాక్టర్ ధర్మసింగ్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై మొక్కలు అందజేత

అచ్చంపేట, జూన్ 15 : మండలంలో సబ్సీడీపై జామాయిల్ మొక్కలను ఐటీసీ కంపెనీ ద్వారా అందిస్తున్నట్టు బ్రైలాండ్ అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీ సీఈవో శిఖా హరిత డైరెక్టర్ తిరువాయిపాటి ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రైతులకు పొలం గట్ల మీద, జామాయిల్ చెట్లు పెంపకం ద్వారా అదనపు రాబడులు వస్తాయని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు ఆటంకం కలగని రీతిలో అదనపు ఆదాయం పొందేలా జామాయిల్ సాగు చేయవచ్చన్నారు. ఐటీసీ కంపెనీ ఉచితంగా ఈ జామాయిల్ మొక్కలను అందిస్తుందని తెలియ జేశారు. వివరాలకు అచ్చంపేటలోని అగ్రి ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన నరసింహారావును సంప్రదించాలని కోరారు.

పోలీసు కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

● 70 గ్రాముల బంగారం, నగదు అపహరణ

దాచేపల్లి, జూన్ 15: దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం, ఆర్అండ్‌బి బంగ్లా వెనుకబజారులో నివశించే ఓ పోలీసు కానిస్టేబుల్ ఇంట్లో దాచిన చోరీ జరిగిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. దాచేపల్లి ఎస్ఐ శివనాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. స్పెషల్ పార్టీకి చెందిన తడికపల్లి నాగరాజు అనే కానిస్టేబుల్ మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఎన్నికల విధుల నిర్వహిస్తున్నాడు. వేసవి సెలవులు కావడంతో అతని భార్య పుట్టింటికి వెళ్లింది. పది రోజులుగా ఇంటికి తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ఇంట్లోకి చొరబడి బీరువా తాళాలు పగులగొట్టి అందులో దాచిన 72 గ్రాముల బంగారం, 30 తులాల వెండి, రూ.25 వేల నగదును దొంగిలించారు. శనివారం తెల్లవారుజామున తలుపులు తెరిచి వుండటాన్ని గుర్తించిన స్థానికులు కానిస్టేబుల్ నాగరాజుకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే ఇంటికి వచ్చిన నాగరాజు జరిగిన నష్టాన్ని గుర్తించి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దాచేపల్లి ఎస్ఐ శివనాగరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పల్నాడు వార్తలు

నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

రాక్షస చట్టం రద్దుపై ఎమ్మెల్యే చదలవాడ హర్షం



సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నరసరావుపేట లీగల్, జూన్ 15: గత ప్రభుత్వం రూపొందించిన రాక్షస చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయటంపై ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు శనివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక న్యాయవాదులు నిర్వహించిన విజయోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చట్టాన్ని రద్దు చేస్తూ సంతకం పెట్టడంపై స్థానిక న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ విజయోత్సవాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గత ప్రభుత్వ పాలన తుగ్లక్ పాలనను మరిపించిందన్నారు. చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షుడు మేదరమెట్ల నాగేశ్వరరావు, న్యాయవాదులు వెంకటేశ్వర్లు చౌదరి, బీ అనీల్‌కుమార్, సీజే ప్రతాప్, చంద్ర ఆంజనేయులు, బీ పిచ్చేశ్వరరావు, జీ అలెగ్జాండర్ సుధాకర్, కే విజయకుమార్, మేళం శ్రీకృష్ణ, శైలజ, చెన్నుపాటి నాగేశ్వరరావు, అబ్బూరి ఏడుకొండలు, జీవీ సుబ్బారావు, కే సీతారామాంజనేయులు తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 15: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి సచివాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎన్నికల హామీల అమల్లో భాగంగా ఐదు ఫైళ్లపై సంతకాలు చేసిన చంద్రబాబునాయుడు చిత్రపటానికి పార్టీ శ్రేణులు శనివారం పాలాభిషేకం చేశారు. మొదటి హామీ మెగా డీఎస్సీపై, రెండో హామీగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయటం, మూడో హామీ సామాజిక పింఛను రూ.4వేలకు పెంచటం, 4వ హామీగా అన్న క్యాంటిన్ల పునరుద్ధరణ, 5వ హామీగా నైపుణ్య గణన చేయటం వంటి కార్యక్రమాలపై సంతకాలు చేసిన సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

సీఎం చంద్రబాబుకు గోనుగుంట్ల కృతజ్ఞతలు



నారా చంద్రబాబు నాయుడుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గోనుగుంట్ల కోటేశ్వరరావు

రొంపిచర్ల, జూన్ 15: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పింఛన్ల పెంపుపై నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహణ కార్యదర్శి గోనుగుంట్ల కోటేశ్వరరావు శనివారం కలిశారు. వెలగపూడిలోని సచివాలయంలో కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, వితంతువులు తదితరులకు పింఛన్లు పెంచటంపై హర్షం వ్యక్తం చేశారు. గోనుగుంట్ల కోటేశ్వరరావు వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు హర్షణీయం

● శావల్యాపురం రైతుసంఘం ప్రధాన కార్యదర్శి మోహన్‌చంద్

శావల్యాపురం, జూన్ 15: ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు ప్రకటించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దును అధికారంలోకి రాగానే నెరవేర్చుతూ సంతకం చేయడం హర్షణీయమని ఏపీ రైతుసంఘం శావల్యాపురం శాఖ ప్రధాన కార్యదర్శి కేవీఆర్ మోహన్‌చంద్ శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో రైతులకు ఎన్నో నష్టాలున్నాయని, రాష్ట్ర రైతులకు మేలు చేసేందుకు చంద్రబాబు యాక్టును రద్దు చేయడం శుభపరిణామమని అన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు మెగా డీఎస్సీపై తొలి సంతకం చేయడం, సామాజిక పింఛన్‌లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి పేదలకు భరోసా కల్పించడం అభినందనీయమని అన్నారు. ఏపీ రైతుసంఘం శావల్యాపురం మండలాధ్యక్షుడు గణపర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్నందున విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొరత లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని, నకిలీ విత్తనాలను నివారించేందుకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని కోరారు.

ఘనంగా సంజీవ ఆంజనేయ స్వామి తిరునాళ్ల



ప్రత్యేక అలంకరణలో సంజీవ ఆంజనేయ స్వామి

రొంపిచర్ల, జూన్ 15: మండలంలోని కొత్తపల్లి డొంక వద్ద ఉన్న సంజీవ ఆంజనేయ స్వామి తిరునాళ్ళ మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. స్వామి వారికి పంచామృతాభిషేకం, నాగవల్లి దళార్చన పూజలను అర్చకులు నిర్వహించారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆలయానికి వచ్చి పొంగళ్ళు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయంత్రం భజనా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు ప్రారంభమే

ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు సందర్భంగా ప్రత్తిపాటిని అభినందిస్తున్న టీడీపీ లీగల్ సెల్ సభ్యులు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 15: మాజీ ముఖ్యమంత్రి జగన్ జమానాలో అరాచకాల ప్రక్షాళనలో ల్యాండ్ టైట్లింగ్ చట్టం రద్దు తొలి అడుగు మాత్రమేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఒక్క సంతకంతో రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారంటేనే జగన్‌రెడ్డి నాడు తీసుకున్న నిర్ణయం ఎంత దుర్మార్గమైందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇదే కారణంగా ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని ఈడ్చి కొట్టినా ఇంకా ఆ రాక్షస చట్టం మంచిదేనంటూ జగన్ సమర్థించుకోవాలని చూస్తుండటం అతడి మానసిక స్థితికి నిదర్శనం అన్నారు. ప్రజల ఆస్తి హక్కులను ప్రశ్నార్థకం చేస్తూ కబ్జా కోరులకు కొమ్ము కాచేలా గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంతకం చేయటంపై శనివారం చిలకలూరిపేట టీడీపీ న్యాయ విభాగం సభ్యులు, న్యాయవాదులు స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక నిర్ణయాలను తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ సమర్థించదని స్పష్టం చేశారు పార్టీ తీసుకున్న రాజకీయపరమైన విధాన నిర్ణయంతో పాటు సమష్టి పోరాటాల ఫలితమే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశారని ఆనందం వ్యక్తం చేశారు. న్యాయవాదుల ఆందోళనలో నిపుణుల అభిప్రాయాల మేరకే ప్రజల స్థిరాస్తులకు ముప్పు ఉందని గుర్తించి కూటమి ప్రభుత్వం చట్టాన్ని రద్దు చేసిందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో జగన్ ప్రభుత్వం తీసుకున్న ప్రజాకంటక నిర్ణయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించబోతున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నాటి ప్రభుత్వం చెప్పినట్లల్లా తలాడించి వాటన్నింటిలో భాగం పంచుకున్న అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ చీకటి చట్టాన్ని రద్దు చేయాలన్న డిమాండ్‌తో న్యాయవాదులు వంద రోజులు పాటు పోరాటం చేశారని, ఈ సందర్భంగా వారందరినీ ఆయన అభినందించారు.

కాగా చిలకలూరిపేటకు నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రత్తిపాటి పుల్లారావును ఏఎంజీ డైరెక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌వీఎస్, సీవీఎస్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ప్రత్తిపాటిని కలసి అభినందనలు తెలిపారు. పాఠశాల పారంభోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ప్రత్తిపాటి చేతుల మీదుగా కిట్లను అందజేశారు.

కోటప్పకొండకు పాదయాత్రగా రామాపురం ముస్లిం కుటుంబాలు



జీవీ ఆంజనేయులు విజయం సందర్భంగా బొల్లాపల్లి నుంచి కోటప్పకొండకు పాదయాత్రగా వెళ్తున్న రామాపురం ముస్లిం కుటుంబాలు

వినుకొండటౌన్, బొల్లాపల్లి, జూన్ 15: జీవీ ఆంజనేయులు అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా బొల్లాపల్లి మండలం పలుకూరు పంచాయతీ పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన సుమారు 100 మంది ముస్లింలు, వృద్ధులు, పిల్లలు, యువకులు, మహిళలు కలిసి కోటప్పకొండలోని త్రికోటేశ్వరస్వామి దర్శించుకుని మొక్కులు చెల్లించేందుకు శనివారం తెల్లవారుజామున 5 గంటల నుంచి పాదయాత్రగా బయల్దేరారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామ సమీపంలో పాదయాత్రగా వచ్చిన వారందరిని చూసి స్థానికులు పిల్లలకు అవసరమైన వాటిని అందించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామానికి చెదిన మహిళలు, యువకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, వినుకొండలో ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు గెలు పొందడం సంతోషంగా ఉందని, గతంలో సంక్షేమ పథకాలకు అర్హత ఉన్నా, మాకు ఒక్క పథకం కూడా అందలేదని, సెల్ ఫోన్లలో పోస్టులు పెట్టారని మా గ్రామ యువకులపై పోలీసులు కేసులు పెట్టి వేధించారని, వైసీపీ పీడ వదిలిందని, జీవీ ఆంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని త్రికోటేశ్వర స్వామికి కొబ్బరికాయలు కొట్టేందుకు బయల్దేరామని చెప్పారు. ఆయనకు మంత్రి పదవి ఇస్తే వినుకొండ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాదయాత్రలో పాల్గొన్న వృద్ధులను, పిల్లలను చూసిన వాహన దారులు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించి అభినందించారు.

కొండవీడుకోటలోని ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కొండవీడుకొండలపై ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించిన కూటమి నాయకులు

కొండవీడుకోట(యడ్లపాడు), జూన్ 15: సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించడంతోపాటు చిలకలూరిపేట నియోజకవర్గం కూటమి అభ్యర్థిగా ప్రత్తిపాటి పుల్లారావు భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు కూటమి శ్రేణులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండవీడుకోటలోని కొండలపై ఉన్న శ్రీ అభయాంజనేయస్వామిని చౌడవరం గ్రామం వైపు నుంచి కొండవీడు కొండలపైకి గల కాలిబాట గుండా పైకి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాలుగు నెలల కిందట స్వామివారిని దర్శించుకుని ప్రత్తిపాటి పుల్లారావు భారీ మెజారిటీతో గెలుపొందాలని, అలాగే రాష్ట్రంలో అరాచకపాలన పోయి రామరాజ్యం ఏర్పడి చంద్రబాబు ముఖ్యమంత్రిగా పదవి చేపట్టాలని మొక్కుకున్నామన్నారు. తమ కోరిక నెరవేరడంతో శనివారం రాళ్ళురప్పలతో కూడిన అత్యంత ప్రమాదకరమైన కాలిబాట గుండా కొండమీదకు చేరుకుని భక్తితో పూజలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఎస్ఎస్ సుభాని, టీడీపీ జిల్లా పార్టీ కార్యదర్శి సయ్యద్ వహబ్, కూటమి నాయకులు మల్లేని రమేష్‌బాబు, కొండా శ్రీను, కె.చంద్రశేఖర్, మండవ వెంకట్రావు, బుజ్జి, పరమేష్, ఎస్‌ఆర్ శ్రీను, చిరంజీవి, షేక్ ఖాదర్ వలి, గజేంద్ర, ఏడుకొండలు, అంజి, వాసు, ఎం శ్రీను, బడేమియా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దాడులను ఖండించాలి

వినుకొండ, జూన్ 15: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వినుకొండ నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలపై జరిగిన దాడులను ఆల్ ఇండియా కిసాన్ మహసభ రాష్ట్ర అధ్యక్షుడు తోట ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. స్థానిక ఏనుగుపాలెం రోడ్డులోని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో బహుజన డెమొక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, వామపక్షాలు కలిసి శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తోట ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల అనంతరం భూస్వామ్య అధికార అహంకారంతో పేదలపై దాడులు జరగడం బాధాకరమని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎవరికి నచ్చిన విధంగా వారికి ఓటు వేసుకునే హక్కు ఉందని ఆయన తెలిపారు. ఒక పార్టీకి ఓటు వేశారని, మాపార్టీకి ఓటు వేయలేదని చెప్పి దాడులు చేయడం అనేది సరైన పద్ధతి కాదన్నారు. గతంలో ఇలాంటి పోకడల్ని కొనసాగించినటువంటి వైసీపీ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. ఈ నియోజకవర్గంలో సమర్థవంతమైన ప్రతిపక్ష పార్టీ లేదని ఇక నుంచి సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ పేదల పక్షాన, అణగారిన వర్గాలు తరఫున ప్రశ్నిస్తూ పేదవర్గాలన్నిటిని ఐక్యపరిచి ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని, ఇప్పటికైనా దాడులను ఆపాలని తెలిపారు. కార్యక్రమంలో ఫిరోజ్, రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, ఆర్కే నాయుడు, భాస్కర్, ప్రసాద్, ఎం ప్రసాద్, ధూపాటి నాని, కె.వెంకటేశ్వర్లు, చిన్న కృష్ణ, ఎస్కే బాబు, రమేష్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేక చర్యలు

● మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి



17వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్

నరసరావుపేట రూరల్, జూన్ 15: నరసరావుపేట పట్టణంలో మెరుగైన పారిశుధ్యం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి తెలిపారు. శనివారం మార్నింగ్ విజిట్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి 15వార్డులో కొండలరావుపేట, 17వ వార్డు వరవకట్ట పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు నందు శానిటేషన్, వాటర్ సప్లైకు సంబంధించి అక్కడ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరవకట్ట లోని కొన్ని ప్రాంతాల్లో నీరు తక్కువగా వస్తుందని ఎక్కువసేపు వదిలే విధంగా చూడమని వార్డు ప్రజలు కమిషనర్‌ను కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత ఇంజనీరింగ్ విభాగ అధికారులు ఆదేశిస్తూ వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నీరు సప్లై చేయవలసినదిగా తెలిపారు. అదే విధంగా బక్రీద్ పర్వదిన సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి అన్ని మసీదుల వద్ద శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని మసీదుకు వచ్చేటువంటి భక్తులకు అసౌకర్యం కలగకుండా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత శానిటేషన్ అధికారులను ఆదేశించారు. సదరు కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నరసింహారావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య మరియు వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దొంగలకు దేహశుద్ధి.. పోలీసులకు అప్పగింత

నూజెండ్ల, జూన్ 15 : అర్ధరాత్రి పూట దొంగతనం చేసేందుకు షట్టర్లు పగులగొడుతున్న దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించిన సంఘటన మండలంలోని ఐనవోలు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన కొమిరిశెట్టి పూర్ణచంద్రరరావు రోడ్డుపై తన ఉన్న షాపును రాత్రి 9.50 గంటల సమయంలో మూసి వేసి ఇంటికి వెళ్ళగా అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో సుత్తులతో తాళాలు పగల గొడుతున్న శబ్దం రావటంతో సమీపంలోని వారు వెళ్లగా ఒక దొంగ పరారీ కాగా ముగ్గురు దొంగలు వారి చేతికి చిక్కారు. వీరిని ఐనవోలు పోలీసులకు అప్పగించగా ఎస్ఐ ఎం లక్ష్మీనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఫారం - 16 తీసుకోవాలని ఎస్‌టీవో విజ్ఞప్తి

చిలకలూరిపేట, జూన్ 15: గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫారం - 16 పత్రాలు సిద్ధంగా ఉన్నాయని చిలకలూరిపేట ఎస్‌టీవో బీ శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆ ఆర్థిక సంవత్సరంలో ఆదాయ పన్ను కట్ చేసిన వారందరికీ పత్రాలు ఇస్తామని ఆయన వివరించారు. చిలకలూరిపేట మండలంలో ఉన్న ప్రభుత్వ పెన్షనర్లు మంగళవారం నుంచి ఎస్‌టీవో కార్యాలయానికి తమ పాన్ కార్డును తీసుకొని వెళ్లి ఈ పత్రాలను తీసుకొని వచ్చునని ఆయన కోరారు.

29న జాతీయ లోక్ అదాలత్

చిలకలూరిపేట, జూన్ 15: చిలకలూరిపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్మన్ కే నరేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, భరణం, చెక్ బౌన్స్, ముందస్తు రాజీ కేసులు పరిష్కరించుకోవచ్చని ఆయన తెలిపారు. పట్టణంలోని రెండు న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న ఇందుకు సంబంధించిన కేసులను పరిష్కరించు కోవాలని ఆయన కోరారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం నరసింహారావు

నూజెండ్ల, జూన్ 15: మండలంలోని కంభంపాడు జడ్పీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం వీ నరసింహారావు, ఉపాధ్యాయులు జీ శ్రీనివాసరావు, ఎల్ అంజిరెడ్డి, ఎస్ఎస్ సూర్యప్రకాష్, జీ చినగోవిందు, బాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చిరుమానోత్సవం



ప్రత్యేక అలంకరణలో అంకాళ పరమేశ్వరి అమ్మవారు

ఈపూరు, జూన్15: మండలంలోని కొచ్చెర్ల గ్రామంలో అంకాళ పరమేశ్వరి కొలుపులు ముగింపు సందర్భంగా శనివారం రాత్రి చిరుమాను ఉత్సవం వైభవంగా జరిగింది. ముందుగా అంకాళ పరమేశ్వరి అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం చిరుమాను బండిని ఆలయం చుట్టు 5 ప్రదక్షిణలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు భారీగా తరలి వచ్చి చిరుమాను ఉత్సవంలో పాల్గొన్నారు. ఉత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐలు అనిల్, సురేష్, బారి బందోస్తు నిర్వహించారు.

బక్రీద్‌ను సామరస్యంగా నిర్వహించుకోవాలి

● కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్

నరసరావుపేట రూరల్, జూన్ 15: పల్నాడు జిల్లాలో ముస్లింలు సామరస్యంగా బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాల యంలోగల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ హాల్లో బక్రీద్ పండుగ నిర్వహణపై సంబంధిత ముస్లిం పెద్దలు వివిధ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17వ తారీఖున బక్రీద్ పండుగను ముస్లింలందరూ సుహృద్భావ వాతావరణంలో సంతోషంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి లత్కర్ కోరారు. మాంస విక్రయాలను అనుమతి పొందిన నిర్దేశిత ప్రాంతాల్లోనే విక్రయించాలని వ్యర్థ పదార్థాలను, రక్తాన్ని డ్రైనేజీలలో కలపకుండా, చెత్తను ప్రత్యేకంగా పారవేయాలని సూచించారు. జీవాలను అక్రమంగా తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రివెన్షన్ అండ్ ప్రొహిబిషన్ ఆఫ్ స్లాటరి యాక్ట్ -1977, ట్రాన్స్ పోర్టు ఆఫ్ యానిమల్ రూల్స్- 1978, 2001 ప్రకారం నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి పొందిన జీవాలను మాత్రమే మాంస విక్రయం చేయాలన్నారు. నోడల్ ఆఫీసర్ వద్ద అనుమతి అవసరం అని నోడల్ ఆఫీసర్‌గా వెటర్నరీ డాక్టర్ నరసింహులును నియమించారన్నారు. ఫోన్ నంబర్ 94915 02474లో వారిని సంప్రదించి అనుమతి పొందవలసిందిగా సూచించారు. చెక్ పోస్టుల వద్ద విస్తృత తనిఖీ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముస్లింలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ, పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కాంతారావు, మైనారిటీ వెల్ఫేర్ అధికారి, సంబంధితశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోవులను వధించటం పూర్తిగా నిషిద్ధం

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్పీ మల్లికా గార్గ్



ఎస్పీ మల్లికా గార్గ్

నరసరావుపేట లీగల్, జూన్ 15: బక్రీదు సందర్భంగా చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా గోవులను వధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పల్నాడు జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మసీదుల వద్ద, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మతపెద్దలతో సమావేశమై మత సామరస్యాన్ని కాపాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాల నడుమ బక్రీదు పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ చట్టం 2017 అమల్లో ఉందన్నారు. గోవులను తరలించే క్రమంలో తగిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సరిహద్దుల వద్ద అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి గోవుల రవాణాపై నిరంతరం గట్టి నిఘా పెంచామన్నారు. మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినా అసభ్య పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవన్నారు. పండుగ సందర్భంగా జిల్లాలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉంటే ప్రజలు వెంటనే అప్రమత్తమై పల్నాడు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబరు 9440796184కు సమాచారాన్ని అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈద్గాల వద్ద పారిశుధ్య పనుల పరిశీలన



ఈద్గా వద్ద పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ డాక్టర్ దస్తగిరి

వినుకొండ, జూన్ 15: బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఈద్గా వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దస్తగిరి, అధికారులతో కలిసి పారిశుధ్యం పనులు చేపట్టారు. అదేవిధంగా వినుకొండ ప్రజలకు దాహార్తిని తీర్చే సింగర్ చెరువులతో పాటు, ఫిల్టర్ బెడ్లలను పరిశీలించి తాగు నీరు విడుదలపై తగిన శ్రద్ధ చూపాలని అధికారులను ఆదేశించారు.

బక్రీద్ పండుగను పురస్కరించుకుని పట్టణంలో గోవధ నిషేధం, పశు సంరక్షణ చట్టం అనుసరించి గోవులను వధించరాదని మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

న్యాయాధికారుల సమీక్ష



పోలీసు అధికారులతో సమీక్షిస్తున్న న్యాయాధికారులు

నరసరావుపేట లీగల్, జూన్ 15: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 29న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి శనివారం వివిధ శాఖల అధికారులతో స్థానిక న్యాయాధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 13వ అదనపు జిల్లా న్యాయాధికారి ఎన్ సత్యశ్రీ మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, పెద్దసంఖ్యలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకొని సహకరించాలని పోలీసు అధికారులను కోరారు. అనంతరం న్యాయవాదులు, రవాణా శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఆర్థిక సంస్థల ప్రతినిధులు, ఆర్టీసీ, బ్యాంక్, కార్మిక, బీఎస్ ఎన్ఎల్ అధికారులతో లోక్ అదాలత్‌పై సమీక్షించారు. కార్యక్రమంలో సబ్‌డివిజన్‌లోని పోలీసు అధికారులు, న్యాయాధికారులు సత్యశ్రీ, మధుస్వామి, ఆశీర్వాదంపాలు, ప్రవలిక, వివిధ శాఖల అధికారులు, న్యాయవాద సంఘ అధ్యక్షుడు నాగేశ్వరరావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన అదనపు జిల్లా న్యాయాధికారి

నరసరావుపేట లీగల్, జూన్ 15: స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 13వ అదనపు జిల్లా జడ్జి ఎన్ సత్యశ్రీ శనివారం స్థానిక ప్రత్యేక శ్రేణి ఉపకారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు చట్టపరంగా ఉన్న సౌలభ్యాలను వివరించారు. ఉచితంగా న్యాయ సహాయం పొందే విధానం, ఇతర చట్టపరమైన సమస్యలను వివరించారు. కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ రవికుమార్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరిపై దాడి కేసులో నిందితుడి అరెస్టు

నరసరావుపేట లీగల్, జూన్ 15: గత నెల 13న ఎన్నికల సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ వద్ద ఓ పత్రికకు చెందిన విలేకరిపై దాడి చేసి బలవంతంగా సెల్ ఫోన్ లాక్కున్న కేసులో రెండో నిందితుడైన పట్టణంలోని వరవకట్టకు చెందిన షేక్ ఖాదర్‌వలికి రిమాండ్ విధిస్తూ స్థానిక మొదటి అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ప్రవలిక శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధితుడు పవన్ కుమార్ హైదరాబాద్‌లో ఉంటూ పట్టణంలోని ప్రకాష నగర్‌లో గల సొంత ఇంటికి వచ్చి గత నెల 13న తన ఓటు హక్కు వినియోగించుకొని తిరిగి వెళ్తున్న క్రమంలో పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ఎదురు గల ఎస్ఆర్‌కేటీ కార్యాలయం వద్ద ఘర్షణ జరుగుతుండగా సెల్ ఫోన్‌లో చిత్రీకరిస్తుండగా వరవకట్టకు చెందిన వైసీపీ వర్గీయులు చిన్న బుజ్జి, ఖాదర్, నాగూర్, సుభానీ, నజీర్, విజయరెడ్డి, చింతపల్లి సుభానీ, జాజం సంతోష్ కుమార్, షేక్ జమీర్, షేక్ హనీఫ్‌లు తనపై దాడి చేసి సెల్ ఫోన్ లాక్కున్నట్టు రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న మొదటి పట్టణ పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్టు తెలిపారు. రెండో నిందితుడైన ఖాదర్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.